# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 22 జనవరి 2024 16 పేజీలు




2 లో..

# అంతా రామమయం

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: శ్రీరామ జయరామ జయజయ రామా.. ఈ తారకమంత్రమే ప్రస్తుతం వాడవాడల మార్మోగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల ఆరాధ్యదైవం, ఆదర్శనీయుడు శ్రీరామచంద్రుడు. 500 ఏళ్లుగా ప్రతీ ఒక్కరు కలగంటున్న అయోధ్య శ్రీరామజన్మభూమిలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సోమవారం చేయనున్నారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వాడవాడలా, ఇంటింటా ఆ అద్భుత క్షణాల కోసం అత్యతగా ఎదురుచూస్తున్నారు.

**నేడు అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ**

**వాడవాడల భక్తిభావం**

**నెల రోజులుగా ఇంటింటికి అక్షింతల పంపిణీ**

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



2లో...

వేములవాడ, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది.

# నేడు ప్రతి ఇంటా ఐదు జ్యోతులు వెలిగించండి

**- కనీస సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలి - ఎంపీ బండి సంజయ్**



కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త: భవ్యమైన దివ్యమైన అయోధ్య రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నేడు 22న సాయంత్రం తెలంగాణ ప్రజలంతా తమ తమ ఇండ్లలో ఐదు జ్యోతులు వెలిగించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. శతాబ్దాల కల నెరవేరబోతున్న శుభ ఘడియలు ఆసన్నమైనందున హిందూవులంతా నేడు శ్రీరామచంద్రుడి విగ్రహ ప్రాణ ప్రతిష్టను వీక్షిస్తూ దీపావళి సంబురాలు జరుపుకోవాలన్నారు. ఈ మహా పర్వదినం వేళ పెద్ద ఎత్తున ప్రజలు ఆలయాలను సందర్శించుకునేందుకు సిద్ధమైనందున దేవాలయాలన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నాట్లు చెప్పారు. ఆలయాలను దర్శించుకునే ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం కరెంట్, తాగునీటితో పాటు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఎలక్టోరోల్‌లో తప్పులు లేకుండా ఉండాలి

**ప్రతి ఓటరు పూర్తి సమాచారం, ఫోటో ఉండే విధంగా సిద్ధం చేయాలి**

**రాష్ట్ర ఎలక్టోరోల్ పరిశీలకురాలు ఎ.శ్రీదేవసేన**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఎలక్టోరోల్‌లో తప్పులు లేకుండా ప్రతి ఒక్కరు పూర్తి సమాచారం, ఫోటో ఉండే విధంగా సిద్ధంచేయాలని రాష్ట్ర ఎలక్టోరోల్ పరిశీలకురాలు ఎ.శ్రీదేవసేన అన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా స్పెషల్ క్యాంపెయిన్ క్రింద రెండవ రోజున జిల్లా కేంద్రంలోని గౌతం మోడల్ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రం 150,151 లను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషతో కలిసి సందర్శించారు.



2లో...

# రామగుండంలో రాజకీయ సంక్షోభం..?

- అవిశ్వాసానికి అడుగులు వేస్తున్న కార్పొరేటర్లు
- నేడు జిల్లా అధికారికి సమర్పించనున్న 27 మంది సభ్యుల లేఖ
- ఎన్నికల ఫలితాల మార్పుతో కింద మీదవుతున్న రాజకీయాలు
- పార్టీ నాయకత్వం పట్టించుకోదు - ప్రథమ పౌరునికి అవసరమే లేని వైనం

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజకీయ సంక్షోభం దిశగా అడుగులు పడుతున్నట్లు కనిపిస్తుంది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సరిగ్గా జనవరి 2020 సంవత్సరంలో జరిగాయి. నాలుగు సంవత్సరాల కాలపరిమితి అయినందు వల్ల అవిశ్వాస తీర్మాణంను ప్రవేశ పెట్టే సమయం వచ్చినందు వల్ల కార్పొరేటర్లు అవిశ్వాసం పెట్టేందుకు అత్యంత ఉత్సాహ పడుతున్నారు. ఈ మేరకు నెల రోజుల నుంచి అవిశ్వసానికి సన్నాహాలు జరుగుతున్నప్పటికీ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ చొరవతో జిల్లా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కలుగజేసుకొని సమావేశం నిర్వహించిన తరువాత సద్దుమనిగినట్లు అనిపించినప్పటికీ మళ్లీ నాలుగు రోజుల నుంచి అవిశ్వాసానికి తేదీలను కూడా ఖరారు చేసినట్లుగా సమాచారం.



2 లో..

# రామగుండంలో రాజకీయ సంక్షోభం..?

మొదటి పేజీ తరువాయి..



దాదాపు 27 మంది కార్పొరేటర్లు జిల్లా అధికారికి సోమవారం సాయంత్రం లేఖ సమర్పించనున్నట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అడిషనల్ కలెక్టర్‌కు అవిశ్వాసంపై లేఖ సమర్పించి, అటు నుంచి అటే 23 మంది క్యాంప్‌కు వెళ్తున్నట్లు ప్రకటించారు. రెండు రోజుల వ్యవధిలో మరో నలుగురు మొత్తం 30 మంది క్యాంప్‌కు చేరుకునే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తమ సమస్యను ఏదీ పట్టించుకోవడం లేదని, అభివృద్ధి మాట ఎవరికీ వంట పట్టడం లేదని, అందు గురించే ఈ అవిశ్వాస తీర్మాణం ప్రవేశ పెట్టడానికి పూనుకున్నట్లు వారు తెలిపారు. ఇక మేయర్‌గా ఉన్న డాక్టర్ బంగి అనిల్ కుమార్ ఏ విషయాన్ని పట్టించుకోవడం లేదని, సొంత పార్టీ కార్పొరేటర్లను కూడా లెక్క చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పైగా మేయర్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌తో కలువుకుపోయి కార్యక్రమాలు చేస్తున్నారని కార్పొరేటర్లు ఆరోపించారు. ఇక నిన్న మొన్నటి వరకు హుషారుగా ఉర్రూతలుగిన డిప్యూటీ మేయర్ అడ్రస్సే కనిపించడం లేదని కార్పొరేటర్లు వాపోయారు. ఏది ఏమైనా రామగుండం నగర పాలక సంస్థ అభివృద్ధిని ఆకాంక్షించే ఏ పార్టీ అయిన తామంతా బేషరతుగా మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ మేరకు కొంత మంది నాయకులతో చర్చించినట్లు కూడా తెలుస్తుంది. కాగా ఈ అనమ్మతి రాగం పలుకుతున్న కార్పొరేటర్లపై పార్టీ అధిష్టానం వైపు ఉన్న కొందరు కార్పొరేటర్లు కొట్టిపారేస్తున్నారు. స్వార్థ ప్రయోజనాల కోసమే రాజకీయ అలజడి సృష్టించాలని ఎత్తుగడలు వేస్తున్నారని బిఆర్ఎస్‌కు చెందిన కార్పొరేటర్లు అంటున్నారు. అయితే ఏ నాయకుడు స్పష్టంగా తెరపైకి రాకపోవడంతో అసమ్మతి వాదుల పంతం ఎక్కడి వరకు పోతుందో అర్థం కావడం లేదు. సమస్యను కాంగ్రెస్ పార్టీ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఏ నిర్ణయం కూడా తీసుకోవడానికి సిద్ధంగా లేనట్లు కనిపిస్తుంది.

# గ్రేటర్ వరంగల్ నగరంలో వీధి కుక్కల స్వైర విహారం

### పిల్లల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని అధికారులు

**పోచమ్మ మైదాన్, జనవరి 21, (ప్రభాతవార్త)**

గ్రేటర్ వరంగల్ మహానగరంలో వీధి వీధిలో కుక్కలు విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు భయ భ్రాంతులకు గురి చేయడమే కాకుండా ప్రాణాలు తీస్తు న్నాయి. పత్రికా పరంగా మీడియాలో ఎన్ని కథనాలు వచ్చినా సంబంధిత అధికారులలో కాస్తయినా చలనం లేకపోవడం గమనార్హం. పసి పిల్లలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు జరిగి నపుడు మాత్రమే స్పందించేలా ప్రభుత్వ యంత్రా ంగం వ్యవహరిస్తున్నది. గతంలో ఇలాంటి సంఘటన లు ఎన్నో జరిగినప్పటికీ అధికారులు తీరు ఏ మాత్రం మారలేదని నిస్సందేహంగా చెప్పవచ్చు. పసిపిల్లల ప్రాణాలు పోతున్నా పట్టించు కోని అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసు కోవడంలో ఉన్నతాధికారుల ఉదాసీనత చూపడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో మరో సంఘటన నగరంలో భయాందోళన కలి గించింది. ఆదివారం భారత్ గ్యాస్ కార్యా లయం వద్ద 21వ డివిజన్‌లో వీధుల్లో కుక్కలు స్వైర విహారం చేసూనత ఆడు కుంటున్న ఇద్దరి పిల్లలపైన విచక్షణ రహితంగా దాడి చేశాయి. ఇందులో అలీ అక్బర్ ఆరేండ్ల బాలుడి తలమీద తీవ్ర గాయం అవగా, అనస్ అనే బాలుడి చేతుల మీద గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ వారిని ఎంజిఎంకు తరలించారు. ఈ సంఘటపై స్థానికులతో పాటు



ప్ర జా న ం ఘ ా ల తీవ్రంగా మండి పడుతున్నాయి. ఇకనైనా జిడబ్ల్యుఎంసి కమిషనర్ చొరవ తీసుకుని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, నిద్ర పోతున్న అధికారులను తట్టి లేపేలా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలతో పాటు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# కోటి ఒత్తులతో మహా అఖండ దీపం

### ధర్మ సేవకులు గందె నవీన్ గుప్తా

**పోచమ్మ మైదాన్, జనవరి 21, (ప్రభాతవార్త)**

అయోధ్య రామ మందిరంలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం అత్యంత వైభవోపేతంగా జరుగుతున్న శుభతరుణంలో శ్రీరామని ఆశీస్సులతో వరంగల్ మహా నగరంలోని 28వ డివిజన్ చౌరస్తా ప్రాంతంలో సాయంత్రం ఆధ్యాత్మికవేత్త గందె నవీన్ గుప్తా ఆధ్వర్యంలో శ్రీరామ భక్త బృందంచే అంత్యంత నియమ నిష్టలతో తయారు చేసిన కోటి ఒత్తుల అఖండ జ్యోతిని వెలిగించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అయోధ్య రామ మందిరంలో బాలరాముని



విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్న శుభ తరుణంలో నగరంలోని ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో తమ ఇంట్లోనే వీలైన వారు 108 సార్లు శ్రీరామ నామం జపిస్తూ జ్యోతిని వెలిగించి శ్రీరామ కృపకు పాత్రులు కావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కోసం ఎందరో కరసేవకుల ప్రాణ త్యాగాల రూప కల్పనే ఈ భవ్యశ్రీరామ జన్మ భూమి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండా నమ: శివాయ, లూటి కొండ రామారావు, తోట శంకర్ రావు, బీరవెల్లి విజయ్ కుమార్, రాముల సురేష్, మంచాల నాగరాజు, శంకర్ సింగ్, శ్రీరామ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

**ఐనవోలు,(ప్రభాతవార్త)**

ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి వారాంతపు జాతరకు ఆదివారం భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలి రావడంతో సందడిగా మారింది. శనివారం సాయంత్రం నుంచే భక్తులు వచ్చి ఆలయ ప్రాంగణంలో విడిది చేయడంతో ఆలయ పరిసరాలు భక్తులతో పోటెత్తింది. మకర సంక్రాంతి స ందర్భంగా మూడు రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలు ముగిసినా భక్తుల తాకిడి తగ్గడం లేదు. స్వామివారికి ఉదయం మేలుకొలుపు తర్వాత శైవాగమమ పద్ధతిలో అర్చకులు అభిషేకాలు, కల్యాణం, రుద్రాభిషేకాలు నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో నజర్, చెలక పట్నాలు వేసి బోనం వండి స్వామి వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మొక్కుల్లో భాగంగా స్వామి అమ్మవార్లకు భక్తులు ఒడి బియ్యం, వస్త్రాలు, ముత్తైదు సామగ్రిని ముట్టజెప్పారు. కొంతమంది భక్తులు ముడుపులు కట్టారు. కొందరు స్వామివారి రథసేవను నిర్వహించారు. రథంలో ఉత్సవ ఉగ్రహాలను పెట్టి ఆలయం చుట్టూ లాగుతూ ప్రదక్షిణలు చేశారు. ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు.



# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ





మొదటి పేజీ తరువాయి..

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకొని, క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల వాహనాలతో పార్కింగ్ ప్రదేశం నిండిపోయింది. స్వామివారి దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఎలక్టోరోల్‌లో తప్పులు లేకుండా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..



ఈ సందర్భంగా దేవసేన మాట్లాడుతూ, ఎలక్టోరోల్‌లో ఎలాంటి తప్పులు లేకుండా సవ్యంగా ఓటరు సమాచారం తప్పనిసరిగా ఉండాలని, బూత్ స్థాయి అధికారులు వారి పరిధిలోని ఇంటింటికి వెళ్లి ఓటరు సమాచారంతో పాటు లేటెస్ట్ ఫోటో లను తీసుకొని సవరణలు, మార్పులు, చేర్పులు, మరణించిన, శాశ్వతంగా వెళ్లిపోయిన వారి వివరాలను సేకరించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు వారి పరిధిలోని ఓటర్ల వివరాలు క్షుణ్ణంగా తెలిసి ఉండాలని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష పట్టణంలోని ధరూర్ ప్రభుత్వ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రం, పాటు బస్ స్టాండ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. బిఎల్‌వోలకు పలు సూచనలు జారీ చేశారు. వారి వెంట ఆర్డీవో నరసింహమూర్తి, జగిత్యాల పట్టణ తహశీల్దార్ వరందన్, తదితరులు పాల్గొన్నారు.

# అంతా రామమయం

మొదటి పేజీ తరువాయి..

ఈ క్రమంలో వరంగల్ జిల్లాలో అయోధ్య రాముడి అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేసే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. అక్షింతలను అందుకున్న భక్తులు జై శ్రీరామ్ అంటూ ఆనంద పరవశంలో మునిగిపోయారు. సోమవారం బాలరాముడి ప్రతిష్ఠ చేస్తుండడంతో పల్లె నుంచి పట్నం వరకు ఊరువాడలో ఉత్సవాలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

**శోభయాత్రలు, ర్యాలీలు..** అయోధ్యలో సోమవారం విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరగనుండగా ఈ క్రమంలో భక్తులు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిష్ఠ జరిగే సమయంలోనే శోభాయాత్రలు, భజనలతో ప్రదర్శనలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

**ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు..** విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా జిల్లాలోని రామాలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయాల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆలయాలకు, ఇళ్లకు మామిడి తోరణాలతో అలంకరించడంతో పండుగా వాతవరణం నెలకొంది.

## అంబాలలో రోడ్డు ప్రమాదం.... ఒకరు మృతి..

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం అంబాల గ్రామ శివారులో కారు – బైక్ ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. ఆదివారం మండమ్రి మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన బోయిని రవి అతని భార్య ఇద్దరు కలిసి బైక్ పై వెళ్ళి తన బంధువులు హన్మకొండలోని హస్పటల్ లో ఉండగా వారిని పరిశీలించిన అనంతరం కమలాపూర్ మండలంలోని గుండేడు గ్రామంలో తమ బంధువుల ఇంటికి బయలుదేరి వస్తుండగా అంబాల శివారులో అంబాల వైపు నుండి ఎర్రగట్టు గుట్టవైపు వెళ్తున్న యుపి 28 బిక్యూ 0225 నెంబర్ గల కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంగా నడపడం వలన ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొనడంతో రవికి తీవ్ర గాయాలు కాగా అక్కడ ఉన్న స్థానికులు ఫోన్ చేసి 108 ద్వారా ఎంజీఎం ఆసుపత్రికి తరలించి ట్రీట్‌మెంట్ ఇస్తుండగా బోయిన రవి మరణించారు. కాగా అతని భార్య, ప్రైమరీ ట్రీట్‌మెంట్ అనంతరం మెరుగైన వైద్యం కోసం గార్డెన్ ఆసుపత్రికి తీసుకువెళ్ళి ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. బోయిన రవి మరణానికి కారుకుడైన కారు డ్రైవర్ పై చర్యలు తీసుకుని న్యాయం చేకూర్చాలని కోరుతూ అతని తమ్ముడు బోయిని శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ సంజీవ్ తెలిపారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితులకు సముచిత స్థానం అందలేదు

### సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దళితులకు సముచిత న్యాయం కల్పిస్తాం

### అంబేద్కర్ భవన నిర్మాణానికి కృషి చేస్తా

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన దళితులకు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. ఆదివారం నందనా గార్డెన్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ దళితులకు ఉచిత కరెంట కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని గుర్తు చేశారు. గూడు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు, ప్లాట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర భవన్ ఏర్పాటుకు తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో 6లక్షల 70వేల కోట్ల అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీయించారని, వాటిని అధిగమించి, అభివృద్ధిని సాధించడానికి కొంత సమయం పడుతుందని, అప్పటి వరకు ప్రజలు ఓపిక పట్టాలని కోరారు. అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడవక ముందే ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. ఇచ్చిన మాటను నిలుపుకోవడంలో కాంగ్రెస్ పార్టీ తర్వాతే మిగతా పార్టీలు ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు.

### సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దళితులకు మంత్రి పదవులు...

ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి దళితుల పట్ల దూర దృష్టితో దళితుల ఆత్మగౌరవం నిలదొక్కుకునేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అనేక మందికి మంత్రి పదవుల అవకాశం దక్కిందని అన్నారు. అంతేగాకుండా సిఎంరేవంత్ రెడ్డి మాదిలకు న్యాయం జరిగేలా ప్రత్యేక కార్యాచరణ చేస్తున్నారని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. దళితులంటే మాల, మాదిగలు ఒకటేనని, ఒకరినొకరు గౌరవించుకునేలా ఉండాలని సూచించారు. దళిత జాతి బిడ్డలకు ఏ కష్టం వచ్చిన అండగా ఉంటానని, మీరు ఎప్పుడైనా నన్ను నేరుగా కలవ వచ్చని అన్నారు. అనంతరం ధర్మపురి శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తోపాటు మానకొండూరు ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. ఈ సందర్భంగా వారిని పూలమాలలతో ఘనంగా సత్కరించి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, రామగుండం కార్పొరేషన్ మాజీ మేయర్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మినారాయణ, అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, జిల్లా అధ్యక్షుడు లంక సదయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాం, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి మల్లేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, పోగుల రంగన్న, ఆలయ ఫౌండేషన్ సిఈవో రమేష్ బాబు, డిప్యూటీ సిఈవో మిట్టపల్లి రాజేందర్, అక్కపాక తిరుపతి, కళాకారులు జనగామ రాజనర్సయ్య, ఈదునూరి పద్మ, జిన్న రమాదేవి, రామగిరి విష్ణు వర్ధన్, పొనగంటి రాజనర్సు, రామస్వామి, అజయ్ తదితరులున్నారు.

## చందుర్తి సింగల్ విండో చైర్మన్‌పై అవిశ్వాసం

### ఈ నెల 29న అవిశ్వాసంపై బలపరీక్ష

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌పై సంఘ డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. జిల్లా సహకార అధికారి బుద్ధ నాయుడుకు డిసెంబర్ 23వ తేదీన సంఘం డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాణ పత్రాన్ని అందజేశారు. ఈ నెల 17వ తేదీన అవిశ్వాసంపై బలపరీక్ష జరగాల్సి ఉండగా, సహకార చట్టానికి లోబడి అవిశ్వాస తీర్మాణాన్ని రాష్ట్ర సహకార సంఘ కమిషనర్‌కు అందజేయాల్సి ఉండగా, జిల్లా సహకార అధికారికి అందజేయడంతో అవిశ్వాసాన్ని రద్దు చేశారు. తిరిగి మళ్లీ అవిశ్వాస తీర్మాణాన్ని రాష్ట్ర సహకార కమిషనర్‌కు అందజేయడంతో ఈ నెల 29వ తేదీన అవిశ్వాసాన్ని ప్రవేశ పెట్టేందుకు అనుమతిచ్చారు. చందుర్తి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో 13 మంది డైరెక్టర్లు ఉండగా, ఇందులో ఎగ్జల్ డైరెక్టర్ అంజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ప్రస్తుతం చందుర్తి సింగల్ విండో చైర్మన్‌గా తప్పని శ్రీనివాస్ కొనసాగుతున్నారు. సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఏడుగురు సభ్యుల మద్దతుతో చైర్మన్ పగ్గాలు చేపట్టారు. ఇందులో నుంచి సింగల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో




చేరారు. మరో డైరెక్టర్ అంజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ప్రస్తుత చైర్మన్‌కు డైరెక్టర్ల మద్దతు తగ్గింది. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రస్తుతం ఏడుగురు సభ్యులు మద్దతు ఉంది. దీంతో చైర్మన్ శ్రీనివాస్‌పై అవిశ్వాసాన్ని ప్రవేశ పెట్టారు. అధికార పార్టీకి చెందిన ఏడుగురు డైరెక్టర్లతోపాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన డైరెక్టర్లు గుడిసె రమేష్, నగరం శోభ కూడా చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌పై అవిశ్వాస తీర్మాణంలో పాల్గొన్నారు. మొత్తం 12 మంది డైరెక్టర్లకు గాను 9 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాణంలో పాల్గొన్నారు. ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించకుండా హైకోర్టులు కేవీట్ దాఖలు చేశారు. దీంతో ప్రస్తుత చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌కు పదవీ గండం ఏర్పడనుంది.

## ముగిసిన ఓటు నమోదు కార్యక్రమం

ఎలిగేడు,ప్రభాతవార్త : 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు ఓటు హక్కును నమోదు కోసం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఆదివారంతో ముగిసింది.ఎలిగేడు తహసీల్దార్ స్వర్ణ తెలిపారు. కొత్త ఓటర్ నమోదు కోసం 44 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలజ,బిఎల్ఓ వసంత,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## మృతురాలి కుటుంబానికి మాజీ ఎంపిపి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన భీముని ఓదెమ్మ ఆదివారం మృతి చెందగా, ఆమె మృతదేహాన్ని మాజీ ఎంపిపి నాగినేని జగన్మోహన్ రావు సందర్శించి, నివాళి అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులున్నారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నేతలు



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండల నూతన ఎస్ఐని బిఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నక్క కొమురయ్య, నక్క తిరుపతి, ఎంపిటిసి దుర్గా ప్రసాద్, చెన్నవేణి రాములు, వేల్పుల మల్లేశం, చంద్రయ్య, గుండవేని బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ల బాధితుడు బాణయ్యకు ఆపరేషన్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెంట బాణయ్య ఇసుక మాఫియా ఆకృత్యాల వల్ల అప్పటి పోలీసులతో థర్డ్ డిగ్రీ అనుభవించి ఆరోగ్యం పూర్తిగా క్షీణించడం వల్ల రెండు కాళ్ళు నడవలేని స్థితిలో ఉండగా, రెండు రోజుల క్రితం కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. నేరెళ్ల బాధితుడుగా తనకు ఇప్పటి వరకు న్యాయం జరగకపోవడం బాధాకరమంటూ వాపోతున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరగాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే పరామర్శ

### టీ స్టాల్‌ను ప్రారంభించిన కేకే

ముస్తాబాద్, ప్రభాతవార్త.

రోడ్డు ప్రమాదంలో గాయపడ ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గడ్డి సంజయ్‌ను సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం అందించారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన టీ స్టాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎస్సీ, బిసి సెల్ అధ్యక్షులు, ఎంపిటిసి, పట్టణ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



## 15వేల విలువ గల జైశ్రీరామ్ జెండాల వితరణ



**రాయికల్, ప్రభాతవార్త**

మండలంలోని మైతాపూర్ గ్రామంలో సనాతన ధర్మయూత్ ఆధ్వర్యంలో రూ. 15వేల విలువ చేసే జైశ్రీరామ్ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని ఆర్ఎస్ఎస్ కరీనగర్ విభాగ్ సహకార్యవాహ్ గోనె భూమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సనాతన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ, ఆచరణే ధ్యేయంగా ఈ మధ్యే న ఊతనంగా ఏర్పడిన సనాతన ధర్మం యూత్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి సరిపడే జెండాలను అందజేయడం గొప్ప విషయమన్నారు. ఏ లక్ష్యాలతో సనాతన ధర్మం యూత్ ఏర్పడిందో అట్టి లక్ష్యాల సాధనకు కృషజ చేయాలన్నారు. సామాజిక సమరతకు ప్రతిరూపం శ్రీరామచంద్ర ప్రభువని, రామాయణం, మహాభారతం, వేద ఉపనిషత్తులలో సామాజిక సమరత ఇమిడి ఉందన్నారు. ఈ జెండాను స్థానిక హన్మాన్ దేవాలయంలో వేదపండితులు మునుగోటి రమేష్ శర్మ వేదమంత్రోచ్ఛరణలతో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ కార్యవాహ్, యూత్ సభ్యులు, యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జైశ్రీరాం నినాదాలతో జెండాలను పంపిణీ చేసి ఇండ్లపై ఎగురవేయించారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్హ వేల్పుల స్వామియాదవ్, భారతీయ కిసాన్ సంఘం అధ్యక్షుడు రావుల లింగారెడ్డి, ఖండ బౌద్ధిక ప్రముఖ్ దొంగ జితేందర్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, రవి, రాజరెడ్డి, కిష్టయ్య, యూత్ సభ్యులు రాజేందర్, గంగారాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ ఆలయ ఆవరణలో బోరు ఏర్పాటు

**కథలాపూర్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని నల్లపోచమ్మ ఆలయ ఆవరణలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వర్దినేని నాగేశ్వర్‌రావు బోరు బావి వేసి నీటి సౌకర్యం కల్పించారు. ఈ బోరు బావికి నిధులు మంజూరీ చేసిన జడ్పీటీసీ నాగం భూమయ్య జడ్పీ చైర్మెన్ దావ వసంత, మాజీ ఎమె ్మల్యే రమేష్‌బాబు, బీఆర్ఎస్ ఇంచార్జి లక్ష్మీనర్సింహారావు, లోక బాపురెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కంటె సత్యనారాయణ, కల్లెడ శంకర్, ఎంపీటీసీ గసికంటి లతవేణు, మార్కెట్ కమిటీ చైర్మెన సౌజన్యగంగాధర్, డైరెక్టర్ గంగాధర్, శ్రీకాంత్, ఆలయ నిర్మాణ దాత తాలుకా రాజమయ్య, మాజీ ఎంపీటీసీ కంటె రవి, నాయకులు గంగారెడ్డి,



బుచ్చన, రాజరెడ్డి, రఫీ, అశోక్, మల్లేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుండు రమణయ్యకు బాపు చిత్రకళ పురస్కారం



**జూలపల్లి, ప్రభాతవార్త :**

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, కవి, గుండు రమణయ్యకు ప్రముఖ నటుడు దర్శకుడు గాయకుడు, తనికెళ్ల భరణి బాపూ చిత్రకళ పురస్కారంను శనివారం రాత్రి హైదరాబాద్ త్యాగరాయ ఘన ప్రధాన వేదిక పైన జరిగిన కార్యక్రమంలో బాపు పురస్కారాన్ని పెద్దాపూర్ గ్రామానికి చెందిన గుండు రమణయ్యకు అందించారు. ప్రముఖ సాంస్కృతిక సంఘ సేవ సంస్థ కళానిలయం బుక్ ఆఫ్ రికార్డ్ కొరకు చిత్ర బ్రహ్మ బాపు 90వ జన్మదిన సందర్భంగా బాపు చిత్రలేఖన పోటీలను అన్‌లైన్ ఆఫ్ లైన్ ద్వారా నిర్వహించగా, ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో 90 మంది చిత్రకారులు ఎంపిక చేశారని తెలియజేశారు. ఇందులో తన ఎంపిక కావడం సంతోషకరమని గుండు రమణయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం చైర్మన్ విజయబాబు, కూచిపూడి నాట్య గురువు డాక్టర్ ఎస్పీ భారవి, ప్రముఖ సాహిత్య వేత్త ఆకాశవాణి వాఖ్యత ఓలేటి పార్వతీశం, జై ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ డైరెక్టర్ డాక్టర్ టి. సుభాషిత, వెంకటేశ్వరరావు, కేఈ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు ముస్తాబయిన మీరా శాహ ఖాదిరి దర్గా

### నేటి నుండి రెండు రోజుల పాటు ఉత్సవాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల పరిధిలోని ముస్తాఫనగర్ గ్రామ శివారులోని మీరా శాహ ఖాదిరి ఉత్సవాలకు దర్గా ముస్తాబయింది. సోమవారం నుండి మొదలుకొని రెండు రోజుల పాటు ఉత్సవాలు జరుగనున్నాయి. మొదటి రోజు పుజారి అబ్దుల్ రహీం ఇంటి నుండి గంధం ఊరేగింపుగా దర్గావద్దకు తీసుకేళ్తారు. రెండవ రోజు దర్గావద్ద ప్రత్యేక ప్రార్ధనలు అనంతరం అన్నధాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా దర్గా పుజారి రహీంతో పాటు వారి కుటుంబ సభ్యులు మొయిన్ పాషా, అబ్దుల్ నసీర్, అబ్దుల్ వాహీద్, అబ్దుల్ లతీఫ్‌లు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉర్సు ఉత్సవాలకు పరిసర గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరానున్నారు.



## ఎల్ఓసి చెక్కులను అందించిన ఎమ్మెల్యే చింతకుంట



**ఎలిగేడు, ప్రభాతవార్త :**

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన కే. జేషితకి రెండు లక్షల 25వేల ఎల్ఓసి చెక్కును నర్సాపూర్ గ్రామానికి చెందిన కొమురయ్య నిమ్స్‌లో అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న వారి కుటుంబ సభ్యులకు 60 వేల చెక్కును ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆయన స్వగృహం శివపల్లిలో చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వెంకటేశ్వరరావు, వెంకటేష్‌గౌడ్, అశోక్‌రెడ్డి, శ్రీనివాసులతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## అయోధ్య బాలరామునికి స్వాగతం పలికిన కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



**కోరుట్ల, ప్రభాతవార్త**

అయోధ్య పట్టణంలో బాలరాముని భవ్య మందిరం పునః ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ చిన్నారులచే శ్రీసీతారాముల వారికి స్వాగతం పలుకుతూ అద్భుత కార్యక్రమం చేపట్టారు. చిన్నారులు సీతారాముల, లక్ష్మణ, ఆంజనేయ స్వామి వేశాధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అయోధ్య భవ్య బాల రామ మందిరం పునః ప్రారంభోత్సవం కార్యక్రమం చేపట్టడం సంతోషకరమని పట్టణ ప్రముఖులు పాఠశాల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటేష్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పాలకవర్గానికి ఘనంగా సన్మానం



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీకాలం ఈ నెలతో ముగుస్తుండడంతో గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ఆదివారం ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు అధ్యక్షతన మండల కేంద్రంలోని శ్రీ దత్తసాయి ఫంక్షన్ హాల్‌లో పాలకవర్గపు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న పలువురి సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అవార్డు రాణించడానికి సహకరించిన పాలకవర్గాన్ని అభినందించారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి వీలైనంత మేరకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. సహకరించిన పాలకవర్గానికి, ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజుగౌడ్, పంచాయతీ కార్యదర్శి శిరీష, పంచాయతీ సిబ్బంది శ్రీహరి, సత్యనారాయణ, గౌసోద్దిన్‌లతో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తమార్కెండేయ పద్మశాలి సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ప్రభాతవార్త- సుబేదారి:**

భక్తమార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆదివారం పాల్గొని వారి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భక్తమార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో క్యాలెండర్‌ను నాయిని రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షులు మార్కండేయ మందిర నిర్మాణ స్థలం కేటాయించాలని కోరగా సానుకూలంగా స్పందించి మందిర నిర్మాణానికి త్వరలోనే స్థలం కేటాయిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తమార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులు రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు రమేష్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తౌటమ్ రవీందర్, నల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు స్వచ్ఛ తీర్థ కార్యక్రమం పాల్గొనాలి

బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీంధర్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవ సందర్భంగా ఆలయాలు,పుణ్యక్షేత్రాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలనే ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ఆదివారం జగిత్యాల పట్టణంలోని పురాతన శివాలయం ఆలయంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీంధర్‌రెడ్డి స్వచ్ఛ తీర్థ కార్యక్రమం పాల్గొన్నారు.ఆలయ పరిసరాల్ని ఊడ్చి తన చేతులతో చెత్తను ఎత్తివేసారు.నీటితో ఆలయ పరిసరాలను కడిగారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,బిజెపి నిర్మల్ జిల్లా ఇంఛార్జీ మాన్య మహేష్‌బాబు,నరేందుల శ్రీనివాస్,చిటి శేఖర్‌రావు,వేముల పోచమల్లు,ఎడమల వెంకన్న,గడసు భూమన్న,విహెచ్‌పి పట్టణ అధ్యక్షుడు జిట్టవేణి అరుణ్‌కుమార్,విహెచ్‌పి జిల్లా సహ కార్యదర్శి గాజోజ్ సంతోష్,కుక్కల రాజు,హిందూ వాహిని రాష్ట్ర ప్రశిక్షన ప్రముఖ్ నీలగిరి వికాస్‌రావు,బిజెవైఎం నాయకులు బిట్టు,విహెచ్‌పి పట్టణ ఉపాధ్యాక్షులు ముస్కరి ప్రశాంత్,పరంధం,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణిని

అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణానికి చెందిన వేముల శాన్వి ఎస్‌జిఎఫ్ అండర్ 14 బాలికల కబడ్డీలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై ఈనెల 28వ తేది నుండి ఆంధ్రప్రదేశ్‌లో జరిగే జాతీయ కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తుండగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలువగా శాన్విని అభినందించిన జగిత్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతి పాల్గొన్నారు.

## ఎన్నారై నలమాసు ఓంకార్‌ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణ రాంబజార్ వాస్తవ్యులు ఎన్నారై 26 దేశాల్లో 50 వేల మంది ఉద్యోగులు కలిగి ఉన్న అప్లైడ్ మెటీరియల్స్ సంస్థకు వైస్ ప్రెసిడెంట్ నలుమాసు ఓంకార్ జగిత్యాలకు రాగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి అల్పాహార కార్యక్రమంలోపాల్గొని వర్తమాన అంశాలపై చర్చించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ,బట్టు శ్యామ్ సుందర్,నలుమాసు రామ్ మనోహర్,రాచకొండ నరేంధర్,జిడిగే పురుషోత్తం,గట్టు వామన్,తదితరులు పాల్గొన్నారు.

## మార్క్సిజం సిద్దాంతమే ఆచరణాత్మక రాజకీయ విధానం మన్న లెనిన్

సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్
జగిత్యాలలో లెనిన్ 100వ వర్ధంతి వేడుకలు



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

ప్రపంచంలోనే మొదటి సోషలిస్టు దేశాన్ని నిర్మించిన నాయకుడిగా కామ్రేడ్ లెనిన్ చరిత్రలో నిలిచిపోతాడని సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ అన్నారు.భారత కమ్యూనిష్టు పార్టీ జగిత్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో కామ్రేడ్ లెనిన్ 100వ వర్ధంతి వేడుకలు జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా సమితి కార్యదర్శి వెన్న సురేష్ మాట్లాడుతూ మార్క్సిజం సిద్దాంతమే కాదు ఆచరణాత్మక రాజకీయ విధానమని నిరూపించిన వ్యక్తిగా కామ్రేడ్ లెనిన్ గుర్తుండిపోతారని పేర్కొన్నారు.శ్రామిక వర్గానికి లెనిన్ చూపిన మార్గమే అనివార్యమైన పరిస్థితి అని నిరూపించిన వ్యక్తిగా సోషలిస్టులు,కమ్యూనిస్టులు గుర్తుంచుకోవాలన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీగాధ దేవదాస్,కోరుకంటి శ్రీనివాస్,వెన్న మహేష్ పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన పాత్రికేయుడికి రూ.10 వేలు సాయం

అందించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**ధర్మపురి,ప్రభాతవార్త :**

ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన పాత్రికేయుడు అక్కనపెల్లి బాబు కుమార్ రెండు రోజుల క్రితం పొలాస గ్రామ సమీపాన రోడ్డు ప్రమాదానికి గురై జగిత్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ ఆదివారం అతన్ని పరామర్శించి రూ.10 వేలు సాయం అందించారు.బాబు కుమార్‌తో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని సూచించారు.అలాగే ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,వేముల రాజేష్,సుముఖ్,చిలుముల లక్ష్మణ్,ఆశెట్టి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త.**

వరంగల్ జిల్లా భద్రకాళి అమ్మవారిని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# జగిత్యాల వార్త

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ముద్దం లింగయ్యగౌడ్,కుడుకల బుచ్చన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా వాళ్ల ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట సర్పంచ్ సరోజన మల్లారెడ్డి,ఎంపిటిసి మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు చిన్న గంగారెడ్డి,మాజీ ఎంపిటిసి కుడుకల లక్ష్మణ్, నాయకులు తిరుపతిగౌడ్, మల్లేశంగౌడ్, రాజీరెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణను పరామర్శించిన ప్రభుత్వ విప్

ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న లక్ష్మణ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

అనారోగ్యంతో బాధపడుతున్న చల్ల నారాయణను రాష్ట్ర ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందయ్యపల్లి గ్రామానికి చెందిన చల్ల నారాయణ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ జగిత్యాలలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను శనివారం పరామర్శించి ఆరోగ్యం గురించి వాకబు చేశారు.

## జగిత్యాల కవికి హైదరాబాద్‌లో సన్మానం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ప్రముఖ జాతీయ సోషల్ మీడియా గ్రూప్ కవి సాయంత్రం 5వ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం హైదరాబాద్,నాచారంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ ప్రజా కవి జయరాజ్,సిని గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్,గ్రూప్ అడ్మిన్ ముక్కెర,సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,తమిళనాడు నుండి వచ్చిన కవులు,కవయిత్రులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణానికి చెందిన కవి వోదెల గంగాధర్‌ని శాలువా,జ్ఞాపిక,ప్రశంసాపత్రంతో అతిథులు సన్మానించారు.అంతకుముందు కవులు తమ తమ కవితలను,అభిప్రాయాలను వెలిబుచ్చడం జరిగింది.ఈ సందర్బంగా జగిత్యాల జిల్లాకు చెందిన గుండేటి రాజు,మాడిశెట్టి శ్రీనివాస్,మార విజయలక్ష్మి,మాడిశెట్టి మల్లేశం,గట్ల రమేష్,వెన్న మహేష్,గట్ల రాధకిషన్,గట్ల ప్రతాప్‌తో పాటు పలువురు అభినందనలు తెలిపడం జరిగింది.



## న్యాయవాదులకు క్రికెట్ పోటీలు



గోదావరిఖని, ప్రభాతవార్త.
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో న్యాయవాదులకు క్రికెట్ పోటీలను ఆదివారం నిర్వహించారు. మొదటి అదనపు జడ్జీ దుర్గం నగేష్ ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జికి అసోసియేషన్ అధ్యక్షులు చక్రపాణి క్రీడాకారులను పరిచయం చేశారు. ఎ, బి రెండు జట్లుగా జరిగిన పోటీల్లో ఎ జట్టుకు రండు శ్రీనివాస్, బి జట్టుకు బి.ప్రదీప్ కుమార్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ పోటీల్లో బి జట్టుపై ఎ జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా బూన లక్ష్మయ్య ట్రస్ట్ అధ్యక్షులు బూన ప్రదీప్‌కుమార్, నాగేందర్, శ్రావణి, రాజ్‌కుమార్‌లు న్యాయవాదులకు లంచ్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా న్యాయవాదులు మురళీధర్ యాదవ్, గజ్జెల్లి వెంకటేశ్వర్లు ఆటగాళ్లకు పండ్లు, కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బోడ సమ్మయ్య, క్రీడాకార్యదర్శి రంగు శ్రీనివాస్, కోశాధికారి ఉమర్, గోషిక ప్రకాష్, ప్రదీప్ కుమార్, పెట్టెం వెంకటేశ్వర్లు, శైలజ, పూర్మ శ్రీనివాస్, కిషన్ రావు, ఎస్.చంద్రశేఖర్, దాదా సలాం, వరలక్ష్మి, ప్రసన్న, ఇతర న్యాయవాదులున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


**వేములవాడ ఎమ్మెల్యే (ప్రభుత్వ విప్) ఆది శ్రీనివాస్**



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థిక పరి పుష్టి సాధించే విధంగా ప్రభుత్వం ఊతం అందిస్తుందని, మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు ఆత్మస్థైర్యంతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీ గ్రామంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిలు హాజరై మాట్లాడారు. ఈ ముగ్గుల పోటీల్లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గడ్డం మధూకర్ (చోటు) ఆధ్వర్యంలో జరిగాయి. ఈ ముగ్గుల పోటీలకు పూర్తి స్థాయిలో జడ్పీటిసి మంజుల రామలింగారెడ్డి బహుమతులను అందజేశారు. పోటీలో గెలుపొందిన విజేతలకు ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులున్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

గంభీరావుపేట, ప్రభాతవార్త:
ప్రత్యేక ఓటర్ల నమోదులో భాగంగా గంభీరావుపేట మండలంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ లగిశెట్టి భూపతి ఆదివారం పరిశీలించారు. మండల పరిధిలోని రాజుపేట, శ్రీగాధ పోలింగ్ కేంద్రాలలోని ఓటర్ నమోదు తీరును పరిశీలించారు. మండల వ్యాప్తంగా రెండు రోజులుగా కొనసాగుతున్న ఓటర్ నమోదులో ఫాం 6 కింద 189, ఫాం 7 కింద 34, ఫాం 8 కింద 110 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఓటర్ నమోదును ఎప్పటికప్పుడు దగ్గరుండి పర్యవేక్షించినట్లు పేర్కొన్నారు.



## రిపోర్టర్‌పై దాడికి ప్రయత్నం

ముస్తాబాద్, ప్రభాతవార్త.
పోలీసులకు ఇన్‌ఫార్మర్‌గా ఉన్నవాంటూ ఓ దినపత్రిక విలేకరిపై దాడికి యత్నించిన ఘటన ముస్తాబాద్ మండలంలో చోటు చేసుకుంది. ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన రాజు గత కొంత కాలంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఓ పత్రికలో పని చేస్తున్నాడు. గత రోజు ఉదయం వాకింగ్‌కు వెళ్లగా గండి లచ్చపేట మానేరు వాగు నుంచి ఒక ట్రాక్టర్ అక్రమంగా ఇసుక తీసుకొస్తుండగా తంగళ్ళపల్లి కానిస్టేబుల్ శ్రీనివాస్ పట్టుకోగా, అదే సమయంలో డ్రైవర్ దిగి పరిగెత్తే ప్రయత్నంలో ఉదయం వాకింగ్ చేస్తూ ఉన్న రాజు బాల్ లింగం డ్రైవర్‌ను అడుగగా, పోలీసులు పట్టుకున్నారని జవాబు ఇవ్వడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. తిరిగి ఉదయం 11.13గంటల సమయంలో కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను వార్త ప్రచురణ వివరణ కోరగా, అతను బదులుగా అది ఖాళీ ట్రాక్టర్ అని జవాబు ఇవ్వడంతో వార్త ప్రచురణ కూడా చేయలేదని రాజు పేర్కొన్నారు. తదుపరి ఈ నెల 20న గండి లచ్చపేట గ్రామానికి చెందిన 50 మంది ట్రాక్టర్ యాజమానులు, గ్రామస్తులు కలిసి తుర్కపల్లి గ్రామమైన రాజు గ్రామానికి వెళ్లి నువ్వే పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా ఉన్నావంటూ అవమానించి, హేళన చేశారు. నేను ఎలాంటి సమాచారం ఇవ్వలేదని చెప్పిన వినకుండా అదే క్రమంలో ముఖ దాడి చేసే ప్రయత్నానికి పాల్పడారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా గండి లచ్చపేట గ్రామంలో ఎలాంటి ట్రాక్టర్ పట్టుబడ్డ నిన్ను ఆగడల్లోనే బొంద పెడుతామంటూ ఇష్టానుసారంగా మాట్లాడుతూ కులం పేరుతో దూషించారని రాజు ఆరోపించారు. తుర్కపల్లి ఇరువురి మధ్య తోపులాట జరగడంతో గ్రామస్తులైన శివుని బాల లింగం, శివ్వని ప్రసాద్, బాలకృష్ణ, మచ్చ ప్రభాస్, అజయ్, పలువురి గ్రామస్తులపై కూడా ఇష్టానుసారంగా మాట్లాడారని అన్నారు. అదే క్రమంలో పోలీసులను ఆశ్రయించగా, దాడికి ప్రయత్నించి, కులం పేరుతో దూషించిన వారిపైన అట్రాసిటీ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామని పోలీసులు వెల్లడించారు.

## జర్నలిస్టులు ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలి

**జాతీయ దినపత్రిక వార్త 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు**



పెద్దపల్లి, ప్రభాతవార్త.
జర్నలిస్టులు ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని ధర్మపురి శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం పెద్దపల్లి నందన గార్డెన్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన ఎమ్మెల్యేలకు సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ అనంతరం ఎమ్మెల్యేల చేతుల మీదుగా వార్త జాతీయ దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వార్త పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి మల్లేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దినపత్రికలు నిర్భయంగా విలువలతో కూడిన వార్తలను ప్రచురించాలని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాం, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జిల్లా అధ్యక్షులు లంక సదయ్య పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో సెలక్షన్స్

ప్రభాతవార్త– సుబేదారి:
ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళలు, పురుషుల ఖోఖో ఎంపికలు ఆదివారం రోజున స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఉదయం 9గంటలకు జరుపబడును. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఉదయం 9గంటల లోపు హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో హాజరుకావాలని. ఒక అసోసియేషన్ సెక్రటరీ తోట శ్యామ్ తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు భువనగిరిలో జరుగుతు తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఖోఖో పోటీలలో పాల్గొంటారు.

# మెట్‌పల్లి వార్త

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**చందుర్తి ఎస్ఐ వెంకటేశ్వర్లు**



చందుర్తి, ప్రభాతవార్త:
మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్ఐ వి.వెంకటేశ్వర్లు అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో ఆదివారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, దీంతో ప్రాణాలు కూడా పోయే పరిస్థితిఉందని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల కాగితాలు కలిగి ఉండాలని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## చిగురుమామిడి పల్లె ప్రకృతి వనం ఎండిపోతుంది ?

**పోషణ, పర్యవేక్షణ కరువు, వెరసి వెల వెల బోతున్న వనాలు**



చిగురుమామిడి, ప్రభాతవార్త
ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని మండలంలోని ఆయా గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలను నిర్మాణం చేసిన విషయం తెలిసిందే. ఆయితే ప్రారంభంలో ఉన్న ఉత్సాహం తరువాత సన్నగిల్లుతుంది. క్రమేపీ పల్లె ప్రకృతి వనాల పోషణ నత్త నడకన సాగుతుంది. ఇందులో భాగంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం నీటి వసతి లేక ఏపుగా పెరిగిన మొక్కలు ఎండిపోతున్న దృశ్యం ఆదివారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. మొక్కలు ఎండిపోవడమే కాకుండా వనంలో గడ్డి కూడా బాగా పెరిగింది. వనంలో పచ్చదనం పూర్తిగా అంతరించి పోతున్న ఆనవాలు స్పష్టంగా కనిపిస్తున్న దృశ్యాలు వెక్కిరిస్తున్నాయి. అసలు ఈ వన పోషణ బాధ్యత ఎవరి మీద ఉన్నది ? నీటి వసతితో బాటు ఇతర సౌకర్యాలు ఎవరు కల్పించాలి, ఎవరు పర్యవేక్షించాలి ? అనే వివిధ ప్రశ్నలు చిగురుమామిడి గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వం నిర్మాణం చేసిన ప్రకృతి వనాల బాగోగులు చూసే వాళ్ళ లేక వెల వెల బోతున్నాయి.

### ఫాతిమా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన నాయిని

ప్రభాతవార్త– బాలసముద్రం:
కాజీపేట ఫాతిమానగర్‌లో ఫాతిమా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. కాజీపేట ఫాతిమానగర్‌లో ఫాతిమా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యం ఎమ్మెల్యేకి బోకే, శాలువాతో సత్కరించారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షునిగా అడ్డగట్ల శంకర్



సిరిసిల్ల బ్యూరో, జనవరి 21, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ ప్రధాన ఉపాధ్యక్షునిగా అడ్డగట్ల శంకర్‌ను నియమిస్తూ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం నియమాక పత్రాన్ని శంకర్‌కు అందజేశారు. తన నియమాకానికి సహకరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, నాయకులు వైద్య శివప్రసాద్, రాపెల్లి లక్ష్మీనారాయణ, గోలి వెంకటరమణ, ఆకునూరి బాల్‌రాజు, వెల్ముల తిరుపతి రెడ్డి, దుబాల వెంకటేశం, గడ్డం నర్సయ్య, కాముని వనితలకు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మెడికల్ కళాశాల విద్యార్థుల ప్రెషర్స్ డే వేడుకలు



సిరిసిల్ల బ్యూరో, జనవరి 21, ప్రభాతవార్త :

మెడికల్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల నృత్యాలు అందరిని అలరించాయి. జిల్లా కేంద్రమైన సిరిసిల్లలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి, స్థానిక కౌన్సిలర్లు చెన్నమనేని కీర్తి కమలాకర్ రావు, సత్యనారాయణ, గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ చంద్రశేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపరిండెంట్ సంతోష్ కుమార్, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ మురళీధర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి - ప్రభాతవార్త :

పెగడపల్లి గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గాజుల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా బోగ గంగాధర్, ఉపాధ్యక్షులుగా బోగ మల్లేశం, సంయుక్త కార్యదర్శిగా బోగ రవి, కోశాధికారిగా బోగ అశోక్, ప్రచార కార్యదర్శిగా ములుక రాజేశం, భక్త మార్కెండేయ దేవాలయ ఛైర్మన్‌గా జడల వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా బోగ గోపికృష్ణ, ఉపాధ్యక్షులుగా కటుకం గంగయ్య, సలహాదారులుగా కటుకం నర్సయ్య, బోగ భూమయ్య, సిరిపురం మల్లేశం, వేముల నందయ్య, తాటిపాముల భూమయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందిస్తున్నారు

### జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి



సిరిసిల్ల బ్యూరో, జనవరి 21, ప్రభాతవార్త:

వినియోగదారులకు తిరుమల ఎలక్ట్రానిక్స్ వారు నాణ్యమైన వస్తువులను విక్రయిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక పద్మనాయక పంక్షన్ హాల్‌లో తిరుమల ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో మెగా బంపర్ డ్రా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణ మాట్లాడుతూ తిరుమల ఎలక్ట్రానిక్ షాప్‌ను 1987లో ప్రారంభించి వినియోగదారులకు సేవలదించడం జరుగుతుందన్నారు. నాణ్యమైన ఎలక్ట్రానిక్స్ వస్తువులను అమ్ముతు ప్రజల నమ్మకాన్ని చూరగొంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఎలక్ట్రానిక్స్ యజమాని పొకల సుమన్, సుదాకర్, వైశ్య సంఘం అధ్యక్షులు కటుకం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రాలో గెలుపొందిన వారికి జడ్పీ చైర్‌పర్సన్ బహుమతులను అందజేశారు.

## మాదిగ, ఉప కులాల ఎంపీ అభ్యర్థులకు మద్దతు



పెద్దపల్లి, ప్రభాతవార్త.

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ, ఉప కులాలకు చెందిన వారికి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా మద్దతు తెలుపుతామని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి కైలాసం తెలిపారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొందరు మాదిగ వర్గానికి మద్దతు ఇస్తున్నామని ప్రకటిస్తూ ఉప కులాలను విస్మరిస్తున్నారని అన్నారు. మాదిగ, ఉప కులాల్లో 59 కులాలకు ఎంపి అభ్యర్థులుగా పోటీ చేసే అవకాశం దక్కాలని ఆకాంక్షించారు. 59 కులాల్లో ఏకులానికి ఎంపీ అభ్యర్థులు అవకాశం వస్తే సహకరించి, గెలిపించుకోవాలని ఎస్సీ వర్గాలకు పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం పట్టణ అధ్యక్షుడు కండె కరుణాకర్, దుస్స అశోక్ కుమార్, జనగామ జనార్ధన్, వడ్డెపల్లి మల్లేష్ తదితరులున్నారు.

## లెనిన్ శత వర్ధంతి కార్యక్రమం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పెద్దపల్లి ఏరియా కార్యదర్శి సీపల్లి రవీందర్ లెనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు కమ్యూనిస్టులు బలహీన పడుతున్నారని నిరాశకు లోనవుతున్న సందర్భంలో ఎదురు దెబ్బలు తగులుతున్నాయని, బీతిల్లు సమయంలో లెనిన్ జీవన క్రమం మనకొక ధైర్యవు టానిక్ అని, సరిగ్గా ఇట్లాంటి పరిస్థితుల నుంచే లెనిన్ ఏం చేయాలి అని ఆలోచించి, విప్లవ కార్యాచరణకు ప్రణాళికను సిద్ధం చేశాడని, ప్రస్తుత పరిస్థితులలో లెనిన్ ఆలోచన విధానాలను కొనసాగించడమే లెనిన్‌కు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిలాల కమిటీ సభ్యులు జి.జ్యోతి, కల్లెపల్లి అశోక్, నాయకులు సీపల్లి దిలీప్, మొదుంపల్లి శ్రావణ్, నవీన్, సురేష్ తదితరులున్నారు.



రాజన్న సిరిసిల్ల వార్త

## బాధ నరేష్‌కు సన్మానం



ముస్తాబాద్, ప్రభాతవార్త.

నెహ్రూ యువజన కేంద్ర సంఘటన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సభ్యునిగా ఎన్నికయిన చీకోడ్‌కు చెందిన బాధ నరేష్‌ను ఆదివారం బిజెపి ముస్తాబాద్ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మేరుగు అంజన్న గౌడ్, బిజెపి నాయకులు చిగురు వెంకన్న, నామాపూర్ ఉప సర్పంచ్ తిరుపతి యాదవ్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, చీకోటి మహేష్, శ్రావణ్ తదితరులున్నారు.

## ప్రజలను చైతన్య పరచడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యం


వేములవాడ, ప్రభాతవార్త.



దేశంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను చైతన్య పరచడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని వేములవాడ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఆదివారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో జిల్లా అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలి, ఎలా లబ్ది పొందాలి అని ప్రజలకు వివరించారు. ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేసి నరేంద్ర మోడీ సందేశాన్ని ప్రజలకు వినిపించారు. ప్రతిజ్ఞ, కేంద్ర ప్రభుత్వ పథకాలతో కూడిన నరేంద్ర మోడీ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం రేగుల సంతోష్‌బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతి పౌరునికి చేరాలన్న సంకల్పంతో ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో విజయవంతం అయినా ఎందుకో జిల్లా అధికారులు పట్టణంలో విస్తృత ప్రచారం చేయలేకపోవడం, వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి దూరంగా ఉండటం వల్ల పట్టణంలో పూర్తి స్థాయిలో విజయవంతం కాలేకపోతుందని విచారం వ్యక్తం చేశారు. దీని వల్ల కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలు వినియోగించుకోలేక పోవడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకునే విధంగా ఉండాలని జిల్లా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సెలర్ అన్నారం ఉమా శ్రీనివాస్, జిల్లా అధికారి ఎల్‌డిఎం మల్లికార్జున్ రావు, మున్సిపల్ ఎస్ఐ కిరణ్ కుమార్, గోపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి గడప గడపకు రామనామం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి గడప గడపకు కొనసాగుతున్న రామనామం పట్టణంలో రెండవ రోజుకు చేరుకుంది. అయోధ్యలో ఈ నెల 22నాడు రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సుల్తానాబాద్‌లో ప్రతి ఇంటింటి గోడకు శ్రీరామ నామాన్ని యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో అచ్చు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్, సభ్యులు ఎర్నాల నీరజ్, నిఖిలేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రైని అధికారులకు ఘన స్వాగతం



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి మెల్టారి ఇంజనీరింగ్ సర్వీసులోని ఇండియన్ ఇంజనీరింగ్ సర్విస్ హోదా గల ట్రైని అధికారులకు ఎంపిపి చిలుక రవీందర్ ఘన స్వాగతం పలికారు. ఈ మేరకు అధికారులు గోపాల్ సింగ్, సనాత్ రెడ్డి, రాంచందర్, శ్వేత ఉపాధ్యాయ్, సాక్షి ముద్లియర్, సఫల్తా తదితరులు రావడంతో స్వాగతం పలికారు. గ్రామ పంచాయితి అన్ని సౌకర్యాలకు నెలవైనదని పాలక వర్గం ప్రజా ప్రతినిధులు గ్రామస్థాయి అధికారులు అందరూ వారితో ఉండి వారికి సపర్యాలు అందిస్తూ ఉండాలని అన్నారు. ఈనెల 25 వరకు శిక్షణలో భాగంగా హాజరౌతారని అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో వీరు హాజరై పలువిషయాలను అవగతం చేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూప, ఎంపిఒ రాజగోపాల్ రెడ్డి, పంచాయితి రాజ్ ఎఇ విజయసారథి, జాతీయ ఉపాధి హామీ ఎపిఒ రాజు, ఐకెపి ఎపిఎం నర్మద, డా. శైలేందర్, వైద్య సిబ్బంది, కార్యదర్శి మెహతాబ్, గ్రామ పంచాయితి సిబ్బంది అంగన్‌వాడి సిబ్బంది, విఒ మంగ, కవిత, అంగన్‌వాడి ఉపాధ్యాయిని స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై మరోపోరాటం

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు**



**మంథని - ప్రభాతవార్త:** గత నాలుగు సంవత్సరాల నుండి మున్సిపాలిటిల్లో పనిచేస్తున్న కార్మికులకు సబ్బులు, నూనెలు, చెప్పులు, బట్టలు, కూలీ డబ్బులు ఇవ్వటం లేదని వీటి గురించి స్థానిక మున్సిపల్ చైర్మన్లకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 23న ఎమ్మెల్యేలకు, మంత్రులకు వినతిపత్రాలు అందించటం జరుగుతుందని సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు అనా న్నరు. ఆదివారం మంథని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం మున్సిపల్‌కార్మికుల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలనే డిమాండ్లతో చేపట్టే ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, నాయకులు చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, మల్లేశ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి ఇండస్ట్రీస్‌లో.. 122 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత






**- కేసు నమోదు.. సివిల్ సప్లై అధికారులకు అప్పగింత**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలోని రైస్ మిల్లుల్లో ఇప్పటికే మిల్లుల యాజమాన్యాలు వందలాది కోట్ల సిఎంఆర్ వరిధాన్యాన్ని బయటి రాష్ట్రాలకు అమ్ముకుని, క్యాష్ చేసుకున్న సంఘటనలపై జిల్లా వ్యాప్తంగా తనిఖీలు జరిగిన, రైస్ మిల్లుల యాజామాన్యాలు ఇప్పటికి నిమ్మకునిరేత్తనట్లు వ్యవహరిస్తున్నాయి. ఈ నెల 30వ తేదితో రైస్ మిల్లు యాజామాన్యాలు పాత ఎసికెల కింద వేలాది లారీల బియ్యం ప్రభుత్వానికి అప్పగించవల్సి ఉంది. ఆ బియ్యం పాత బకాయిలను అప్పగించేందుకు రైస్ మిల్లుల యాజామాన్యాలు అడ్డదారులు తొక్కుతున్నాయి. అందులో భాగంగానే ఆదివారం రాత్రి హుజురాబాద్ రూరల్ సిఐ సంపత్‌కుమార్, ఎస్సై రాజుల ఆధ్వర్యంలో పక్క సమాచారం అందడంతో పట్టణ శివారులోని మహాలక్ష్మి రైస్ ఇండస్ట్రీలో 530 బస్తాలలో నింపి ఉన్న రేషన్ బియ్యాన్ని పోలీసు అధికారుల పట్టుకున్నారు. పట్టుబడ్డ రేషన్ బియ్యం వివరాలను జిల్లా సివిల్‌సప్లై అధికారులకు సమాచారం అందించారు. పట్టుబడ్డ మొత్తం రేషన్ బియ్యం 122క్వింటాళ్లు స్వాధీనం చేసుకుని, పోలీసులు కేసు నమోదు చేసారు. మిల్లు యజమాని శీలం శ్రీనివాస్ ఇప్పటికే కోట్లాది రూపాయల సిఎంఆర్ వరిధాన్యం ప్రభుత్వానికి చెల్లించవల్సి ఉంది. హుజురాబాద్ డివిజన్ పరిధిలో ఇప్పటికే అనేక మార్లు రేషన్ బియ్యం పట్టుబడినప్పటికి పోలీసులు, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు 6ఎ కింద కేసులు నమోదు చేసి, చేతులు దులుపుకుంటున్నారన్న అపవాదులు హోరెత్తుత్తున్నాయి. హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాలలో ఇప్పటికి వారం రోజుల గడువు ఉన్నప్పటికి వందలాది ఎసికెల ప్రభుత్వ బియ్యం మిల్లర్లు ప్రభుత్వానికి అందించవల్సి ఉంది. హుజురాబాద్‌లో పట్టుబడ్డ రేషన్ బియ్యంపై ఇంకా లోతుగా విచారణ జరుపుతున్నామని మిల్లు యజమాని శీలం శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ రమేష్ తెలిపారు. హుజురాబాద్ డివిజన్‌లో రేషన్ షాపుల నుండి నేరుగా ప్రభుత్వ బియ్యం మిల్లులకు తరలిస్తున్నారని జనం గగ్గోలు పెడుతున్నారు. జమ్మికుంట పట్టణంలో నాలుగు రైస్ మిల్లులు రేషన్ బియ్యాన్ని పొగుచేసి, రిసైక్లింగ్ చేసి, ప్రభుత్వానికే విక్రయిస్తున్నట్లు అనేక ఆరోపణలు ఉన్నాయి. హుజురాబాద్ డివిజన్‌లోని పౌరసరఫరాల శాఖ అధికారులకు ఈ ప్రాంత మిల్లర్లకు ఉన్న సంబంధాలపై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

# రామాలయం ముగ్గును వేసిన సాహితివేత్త రాణి ప్రసాద్



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 21, ప్రభాతవార్త :** అయోధ్య బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రామాలయం ముగ్గను ప్రముఖ సాహితివేత్త డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ వేశారు. గతంలో కూడ అయోధ్యకు ఇటుకలు పంపిన సమయంలో శ్రీ రాముని బాణం వేశారు. అలాగే కరోనా సమయంలో రామ బాణానికి కరోనాను తొలగిపోతుందని చుక్కలతో రామబాణంను వేశారు. సాహితివేత్త రాణి ప్రసాద్ అనేక రచనలు, వందలాది చిత్రాలను తయారు చేశారు. ఇటీవలనే తెలుగు బుక్ ఆప్ రికార్డ్స్‌లో స్థానం లబించింది. పచ్చి మరియు ఎండు వాటితో రాణి ప్రసాద్ 700 చిత్రాలకు పైగా తయారు చేశారు. అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులను కూడ రాణి ప్రసాద్ అందుకున్నారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఉండడంతో ఆలయ ముగ్గను వేశారు.

# అర్థం లేని ఆరోపణలు చేస్తే సహించం



**హబ్సీపూర్ సర్పంచ్ జైలుకెళితే కాంగ్రెస్‌కు ఏం సంబంధం**

**కాంగ్రెస్‌పై బురదజల్లేందుకు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ రాజకీయ కుట్ర**

**ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం**

**కాంగ్రెస్‌పార్టీ నాయకులపై నిందలు వేయడం సరికాదని హితవు**

**బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాజకీయ కుట్రతో కాంగ్రెస్ నాయకులపై కేసులు పెట్టారని ధ్వజం**

**విలేకరుల సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆగ్రహం**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** హబ్సీపూర్ సర్పంచ్ జైలుకెళ్లడంలో కాంగ్రెస్‌పార్టీకి ఎలాంటి సంబంధం లేదని,అర్థంలేని మాటలు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడడం సరికాదని జగిత్యాల మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య,జగిత్యాల రూరల్ కాంగ్రెస్ మండలాధ్యాక్షుడు జున్ను రాజేంధర్,కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,హత్యానేరంపై జైలుకెళ్లిన హబ్సీపూర్ సర్పంచ్‌ను స్థానిక ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పరామర్శించిన అనంతరం అధికార పార్టీ ప్రతినిధి నాయకుల ప్రోద్బలంతోనే హబ్సీపూర్ సర్పంచ్ రాజేశ్వరరెడ్డిని జైలుకు పంపించారనే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.రాజకీయ కుట్రతో కాంగ్రెస్ నాయకులపై కేసులు పెట్టించింది మీరు,చల్‌గల్‌లో కక్షకట్టి అక్రమంగా జున్ను రాజేంధర్‌పై కేసు పెట్టించారని,జాబితాపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి మారు గంగారెడ్డిపై కక్షపూరితంగా అట్రాసిటీ కేసు పెట్టించింది.మీరేనంటూ ఎమ్మెల్యే సంజయ్‌పై విరుచుకుపడ్డారు.ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఒకరిపై నిందలు వేసేముందు ఆలోచించి మాట్లాడాలి.నాలుగు నెలల క్రితం జరిగిన కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీని బద్నాం చేయడం సరికాదన్నారు.హబ్సీపూర్ గ్రామంలో ఉన్నప్పటికీ మారు రాజేశ్వరరెడ్డి పారిపోయినట్లు చూపించారని,నాలుగు నెలల క్రితం జరిగిన సంఘటనలో హత్యానేరంపై రాజేశ్వరరెడ్డిని పోలీసులు అరెస్టు చేసి,జైలుకు పంపితే కాంగ్రెస్‌కు ఏం సంబంధమని నిలదీశారు.కేవలం కాంగ్రెస్‌పార్టీపై బురదజల్లేందుకు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.ఎమ్మెల్యే సంజయ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ని మంచి వైద్యుడికి చూపించారని జున్ను రాజేంధర్,బిఆర్ఎస్ కార్యకర్తలను సూచించారు.గతంలో రాజకీయ కుట్రతో కాంగ్రెస్‌పార్టీ నాయకులపై కేసులు పెట్టించింది ఎవరో జగిత్యాల ప్రజలకు తెలుసన్నారు.ఇకనైనా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌పై తప్పులు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.నాలుగు దశాబ్దాలుగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఏ పార్టీ కార్యకర్తపై కూడా కక్ష కట్టలేదన్నారు.అదే నిజమైతే అన్ని పార్టీల కార్యకర్తలు జీవన్‌రెడ్డి వెంటే ఉండే వారని అన్నారు.సర్పంచ్ రాజేశ్వరరెడ్డి వేధింపులతోనే తన కుమారుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంటే,కనీసం ఎలా జరిగింది అని ఎమ్మెల్యే పరామర్శించలేదని,నాకు కార్యకర్తలే ముఖ్యమన్నారని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారని బాధితుడు మ్యాడం రవి వాపోయారు.గతంలో కూడా తనపై అట్రాసిడి కేసు కూడా నమోదు పెట్టించి,వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు.నా కొడుకు ప్రాణం పోవడానికి కారణమే సర్పంచ్ అని స్పష్టం చేశారు.ఇప్పటికీ రాత్రివేళ మా ఇంటి వద్ద బైక్‌పై తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో రాధాకిషన్,నారాయణరెడ్డి,ముస్కు దామోదర్‌రెడ్డి, గంగాధర్, ఎంపిటిసి గంగన్న,భూమారెడ్డి,శంకర్,శేఖర్ పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 6లోపు పెద్దపల్లి మైనారిటీ బాలికల జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 6లోపు పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో సిఈసి, ఎంఈసి కోర్సులలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ వై.సుజాతర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో పాస్ పోర్టు సైట్ ఫోటో, ఆధార్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్, సెల్ నెంబర్, నివాస ధ్రువీకరణ సర్టిఫికేట్ జత చేయాలని అన్నారు. వివరాలకు 9603313883, 8328676648 నెంబర్లకు సంప్రదించాలని వై.సుజాతర ఆ ప్రకటనలో తెలిపారు.


# ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

**- అల్ఫోర్స్ విద్యాసంస్థలు, లయన్స్ ఇంటర్నేషనల్, ప్రతిమ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరం**



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, లయన్ హనుమండ్ల రాజిరెడ్డి, లయన్స్ క్లబ్ గవర్నర్ 1, లయన్ ఎన్.వీరావు, గవర్నర్ 2, కార్యక్రమ సమన్వయకర్త లయన్ డాక్టర్ బి.మధుసూదన్ రెడ్డి, ఇతర ప్రతినిధులతో కలిసి కరీంనగర్ భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఏర్పాటు చేసినటువంటి ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉండటం వలన చాలా లాభాలు ఉంటాయని, రోజువారి కార్యకలాపాలను సాఫీగా నిర్వర్తించవచ్చని చెప్పారు. ఐక్యరాజ్యసమితి వారు సైతం ఆరోగ్య రక్షణ పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నదని గుర్తుచేస్తూ, ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడమే కాకుండా తగిన సలహాలు, సూచనలు పాటించి ఉషారుగా ఉండాలని సూచించారు. ప్రత్యేకంగా వైద్యులు సూచించిన విధంగా వ్యవహరిస్తూ ముందుకు సాగాలని కోరారు. పౌష్టికరమైన ఆహారం తీసుకోవడం వలన ఎన్నో లాభాలు చేకూరుతాయని, వ్యాధుల బారిన పడమని చెప్పారు. లయన్ హెచ్.రాజిరెడ్డి మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ వారు ఆరోగ్య రక్షణకై చాలా ప్రాధాన్యత ఇస్తూందని తెలుపుతూ క్లబ్ వారు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడమే కాకుండా వాటి అమలుకై ఎన్నో విధులు కేటాయిస్తూ ఆరోగ్యంగా జీవింపచేయడం కీలకంగా వ్యవహరిస్తున్నదని చెప్పారు. ప్రజల సౌకర్యమై నేడు మన నగరంలోని ప్రజలకు ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసామని, దీనికి చాలా అనుహ్యాస్పందన వచ్చినదని గుర్తుచేస్తూ వైద్యులు ఇచ్చిన సలహాలు క్రమంగా పాటించి నిలవాలని కోరారు. కార్డియాలజీ, రుమటాలజీ, ఎండోక్రైనాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, పల్మనాలజీ, జనరల్ మెడిసిన్, అప్తమాలజీలో ఉచిత పరీక్షలను నిర్వహించారు. ఉచిత పరీక్షలతో పాటు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరంలో సుమారు 750 మంది పాల్గొని, వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ ప్రతినిధులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



**వార్త కథనానికి స్పందించిన అధికారులు**

## వాటర్ లీకేజీ పైపుకు మరామ్మత్తుచేసిన సిబ్బంది



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడిలో ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రధాన రహదారి అని గత నాలుగు రోజుల క్రితం వార్త దినపత్రికలో ప్రచురితం అయిన కథనానికి స్పందించిన సంబంధిత అధికారులు, సిబ్బంది వివిధ సమస్యల్లో ఒకటైన నిత్య వాటర్ పైపు లీకేజీని ఆదివారం రోజున గుర్తించి తగు మరామ్మత్తులు చేశారు. దీంతో వాటర్ లీకేజీ పూర్తిగా ఆగిపోవడంతో ప్రధాన రహదారి మీదకు నీరు రావడం ఆగిపోయిందని స్థానికులు ప్రభాతవార్తతో చెబుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా పక్కనే ఉన్న గేట్ వాల్స్ పై కప్పులు కూడా ధృడంగా, నాణ్యతతో కూడిన మరామ్మత్తులు చేయించాలని, అదే స్థలంలో ఉన్న ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని కోరుతున్నారు. నిత్య వాటర్ లీకేజీని అరికట్టిన సిబ్బందిని సదరు అధికారులను ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అయోధ్య రామమందిర శ్రీబాలరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం

**- ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించండి**

**- బీజేపీ సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు**

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** ఈనెల 22వ తేదీన అయోధ్యలో అంగరంగ వైభవంగా బాల రాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతున్న శుభ తరుణములో భక్తుల సౌకర్యార్థం ఎల్ఈడీ పెద్ద స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ.. కరీంనగర్ నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరలో గల ప్రసన్నాంజనేయ ఆలయం వద్ద ఏర్పాట్లు చేస్తున్నామని అయోధ్యలో జరిగే బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని అందరికి కనుల విందుగా ఉండేలా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయంలో ఆధ్యాత్మిక పూజలు, భజనలు, హనుమాన్ చాలీసా పారాయణాలు చేస్తున్నామని తెలిపారు. ఈ భగవత్ కార్యాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని వారు కోరారు.



# కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా జడల రమేష్



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ గ్రామానికి చెందిన జడల రమేష్‌ను కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా నియమించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేయ కవ్వంపల్లి సత్యనారాయణ, టిపిసిసి ఓబీసీ నూతి శ్రీకాంత్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్, మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, డిసిసి కార్యదర్శి ఎండి.ఇర్ఫాన్, డిసిసి కార్యదర్శి గసగంటి సంపత్, జిల్లా అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కానిగంటి మల్లికార్జున్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనకం అశోక్, మండల ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ్ర సురేష్, జిల్లా నాయకుడు పెంచాల రాజయ్య, జిల్లా మండల నాయకుడు జడల రమేష్, కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ సహజ సిద్ధమైన

## తేన తయారీ పరిశ్రమను ప్రారంభించిన సరస్వతి



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** వెల్లి లక్ష్మీపూర్ గ్రామంలోని మామిడి తోటలో శ్రీ సహజసిద్ధమైన తేనె తయారీ పరిశ్రమను సరస్వతి ప్రారంభించారు. శ్రీ సహజసిద్ధమైన తేనె పరిశ్రమ నిర్వాహకురాలు తాళ్లపల్లి సంజన రఘు మాట్లాడుతూ.. తేనె తీగల పెంపకం, తేనె ఉత్పత్తి, నిత్యజీవితంలో సహజసిద్ధమైన తేన వాడడం వలన కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ వి.మధులత, లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ అర్చన భగవాన్ దాస్, సఖి సెంటర్ శ్రీలత, లక్ష్మి, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, ప్రముఖ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, పూలాల శ్యాం, అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత చెర్మాల వెంకటేశ్వర్లు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సహజ సిద్ధమైన తేనె, శిక్షణ కొరకు సంజన రఘు(8297471947)లను సంప్రదించవలసిందిగా సూచించారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలకు

## బెస్ట్ ప్రామిసింగ్ డిగ్రీ కాలేజ్ అవార్డు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఆంబిషన్స్ కెరీర్ కౌన్సెలర్స్ ఎడ్యుకేషన్ అవార్డు, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రధానం చేసిన అవార్డుల్లో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల బెస్ట్ ప్రామిసింగ్ డిగ్రీ కళాశాలగా ఎంపికైంది. ఈ అవార్డును శనివారం హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని రాడిసన్ బ్లూ ప్లాజాలో నిర్వహించిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఎల్‌ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆంబిషన్స్ ఎడ్యుకేషన్స్ కౌన్సిలర్స్ సంస్థ నిర్వాహకులు శరత్, సాయిరాంల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలలోని మౌళిక సదుపాయలు, ప్రాంగణ నియమకాలు, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, విద్యార్థి అధ్యపకుల నిష్పత్తి, కళాశాల సాధించిన ప్రగతిని పరిగణలోకి తీసుకొని బెస్ట్ ప్రామిసింగ్ డిగ్రీ కళాశాలగా ఎంపిక చేశారని తెలిపారు. అధ్యపకులు కళాశాలకు వెన్నుముకలాంటి వారని, ఇట్టి అవార్డు రావడానికి అధ్యపకుల కృషి మరువలేనిదని తెలిపారు. కళాశాల పురోగతికి ప్రోత్సహాన్ని అందిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నేడు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డిని, ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్ రెడ్డి, అధ్యాపకులు, కళాశాల విద్యార్థినులు సన్మానించారు.

# ప్రజా సమస్యలపై నిలిచేదే వార్త దినపత్రిక

**- వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**మానకొండూర్,(ఆర్‌సి) ప్రభాతవార్త, జనవరి 21 :** ప్రజా సమస్యలపై నిలిచేదే వార్త దినపత్రిక అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభాతవార్త 2024వ సంవత్సరం నూతన క్యాలెండర్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో వార్త దినపత్రిక అంచలచెలుగా ఎదుగుతూ ప్రజల సమస్యలపై వార్త దినపత్రిక నిరంతరం కృషిచేస్తుందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పత్రిక పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్(ఆర్సీ)రుద్రవరం బాబు, తిమ్మాపూర్ మండలం రిపోర్టర్ రవి, శంకరపట్నం రిపోర్టర్ జక్కోజు రమేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, అన్నారం సర్పంచ్ బోట్ల కిషన్, మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, అన్నారం మాజీ సర్పంచ్ పప్పు ఆనంద్, ఒడెలు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మానాల రవి, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఛోనే వెంకటేశ్వర్‌రావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనకం అశోక్, మండల నాయకులు పాల్గొన్నారు.



## అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.. జిల్లా అధ్యక్షుడు వెంకటాద్రి



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

రాష్ట్రంలో అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, దూప, దీప, నైవేద్యాలు అన్ని ఆలయాలకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా అర్చకుల సంఘం అధ్యక్షులు తిరునగరి వెంకటాద్రి స్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యాక పరమేశ్వరి ఆలయంలో దూప, దీప, నైవేద్య అర్చకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హజరైన బ్రాహ్మణులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు వెంకటాద్రి స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి ముఖ్యమంత్రి కేసిఆర్ హయాంలోనే ఆలయాలకు చేయుతనిచ్చిన దూప, దీప, నైవేద్యం కింద నియమించిన అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్ని సౌకర్యాలను అందించాలని అధ్యక్షులు వెంకటాద్రి స్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ఆలయాలకు, బ్రాహ్మణులకు అండగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో దూప, దీప, నైవేద్యాలకు నోచుకోని ఆలయాలు, అర్చకులు కోకొల్లలు ఉన్నారని వెంకటాద్రి ఆవేదన వ్యక్తం చేసారు. అనంతరం హుజురాబాద్ మండల దూప, దీప, అర్చక సంఘం కార్యవర్గాన్ని ఆయన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిడిఎన్ మండల అధ్యక్షుడిగా చెల్పూర్ గ్రామానికి చెందిన బస్మాని శంకరయ్య, హుజురాబాద్ పట్టణానికి చెందిన రాయకంటి రాజేష్‌ను ప్రధాన కార్యదర్శిగా, నందనం జగదీశ్వర్ ఉపాధ్యక్షుడిగా, సహాయ కార్యదర్శిగా కొటగిరి ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా తనుగుల రామకృష్ణ శర్మ, గౌరవ అధ్యక్షుడిగా పందిల్ల చంద్రశేఖర్ శర్మ, గౌరవ సలహదారుడిగా శిశిట్ల పాపాయ్య శర్మ, వానమామలై లలిత్, సభ్యులుగా దామెర వెంకటేశ్వర చార్యులు, వరణ్‌శర్మ, బింగి లక్ష్మీనారాయణలు ఎన్నికైనట్లు అధ్యక్షులు వెల్లడించారు.

## హుజూరాబాద్ వార్త

## వీణవంక మండల కేంద్రంలో ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న యుప్‌టివి అధినేత



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో వేయి ఎండ్ల చరిత్ర గల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి హనుమాన్ దేవాలయంలో దేశ ప్రధాని పిలుపు మేరకు ఆదివారం యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి దాసరావు ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్యలు శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట బిక్షపతి, బాబాన్న సేట్, పూజారి దబ్బెట సతీష్, అమృత ప్రభాకర్, బత్తిని నరేష్, ప్రకాష్, లోకేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. వీణవంక మండల కేంద్రానికి చెందిన ఓ దిన పత్రిక పాత్రికేయుడు పత్తి కొండాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న సమాచారాన్ని తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి ఆదివారం బాధితున్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రెవెన్యూ అధికారులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రాలను ఆదివారం స్థానిక గిర్దావర్లు, బిఎల్‌ఓ సూపర్‌వైజర్లు సందర్శించారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండి ఓటు లేని వారు, అర్జీ పెట్టుకున్న అర్జీలు ఫామ్ 8 లు అనగా పోలింగ్ స్టేషన్ లో మార్పు ఫోటోలు తప్పుగా ఉన్నచో అలాగే పేరుగాని ఇంటి పేరు గానీ తండ్రి పేరు గాని ఏమైనా తప్పుగా ఉన్నచో పుట్టిన తేది సవరణలు అలాగే ఓటర్ జాబితాలో పేరు ఉండి మరణించిన వారి వివరాలు పెండ్లి అయిన వారి వివరములు సేకరించి పటిష్టమైన ఓటర్ జాబితాను తయారు చేయాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు శనివారం, ఆదివారం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల గిర్దావర్లు సంతోష్ కుమార్, తిరుపతి, బిఎల్ఓ సూపర్‌వైజర్లు ప్రశాంత్, బొల్ల రాజు, బిట్ల రమేష్, హైమవతి, ఖాసీం, జమ్మికుంట మండల బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్యవైశ్యులకు అండగా ఉంటా..

## అట్టహసంగా వాసవి క్లబ్, వనిత క్లబ్ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం..




జమ్మికుంట, ప్రభాత వార్త:

నాపై నమ్మకంతో వాసవి క్లబ్ అధ్యక్షునిగా ఎన్నుకున్న ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని వాసవి క్లబ్ అధ్యక్షులు లెంకలపల్లి శరత్ కుమార్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వాసవి క్లబ్ అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పవిత్రం శ్రీనివాస్, క్యాబినేట్ సెక్రటరీ కేశెట్టి వంశీకృష్ణ, వైస్ గవర్నర్ పబ్బ అరుణ, అనంతుల శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చందా రాజు హజరయ్యారు. వాసవి మాత చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వాసవి క్లబ్, వనిత క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైనా లెంకలపల్లి శరత్ కుమార్, మురికి పూర్ణిమ లచే వైస్ గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శరత్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను వాసవి క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు క్లబ్ సభ్యులందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. జమ్మికుంట వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలిగా నాపై నమ్మకంతో నా వాసవి వనిత కుటుంబ సభ్యులు నన్ను అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ అన్నారు. ఆమె మాట్లాడుతూ వాసవి వనిత క్లబ్ ద్వారా వృద్ధులకు పేద మహిళలకు, ఒంటరి మహిళలకు క్లబ్ ద్వారా చేతనైనా సహయ సహకారాలు అందిస్తూ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తంగళ్ళపల్లి రాజభాస్కర్, ఆర్సిగంప సురేందర్, జిల్లా జాయింట్ సెక్రటరీ ఆకినపల్లి శ్రీనివాస్, రీజనల్ సెక్రటరీ గండె ప్రవీణ్, జోనల్ చైర్మన్ రావికంటి నీలకంఠం, అయితే రమాదేవి, జమ్మికుంట మొట్టమొదటి వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గర్రెపల్లి అరుణలతో పాటు పలువురు పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి కుక్క దాడిలో పలువురికి గాయాలు..

### ఒకరి పరిస్థితి విషమం.... వరంగల్ కు తరలింపు



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల భూదమ్మ, తాటికంటి రాజయ్యల ను ఆదివారం గ్రామంలో దాడి చేయగా భూదమ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో గ్రామస్థులు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. ఆమెను వెంటనే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం వరంగల్ కు తరలించినట్లు సమాచారం. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## బొడిగ శోభక్కను పరామర్శించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే శోభక్క భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఆదివారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు. గాలన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికిప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సొంత గూటికి చేరిన గూడూరు శ్రీనివాస్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి గ్రామ ఉప సర్పంచ్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి లో చేరారు. ఆయనకు ఎంపి బండి సంజయ్ బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని బండి సంజయ్ శ్రీనివాస్ రెడ్డికి సూచించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..... గతంలో బిజెపిలో క్రియాశీల కార్యకర్తగా జమ్మికుంట మండల అధ్యక్షులుగా 2 పర్యాయాలు 5 సంవత్సరాలుగా పనిచేసి 2021 లో కొన్ని పరిస్థితుల కారణంగా టిఆర్ఎస్ లో చేయడం జరిగిందని, కానీ ఆ పార్టీ సిద్ధాంతం, నాయకుల వ్యవహార శైలి నచ్చక ఇన్ని రోజులు రాజకీయాలకు దూరంగా ఉన్నానని తెలిపారు. నన్ను పార్టీలోకి ఆహ్వానించిన ఎంపి బండి సంజయ్ కుమార్ కి, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డికి, హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతం రెడ్డిలు ధన్యవాదాలు తెలిపారు.



## నేడు ఎంపిడిఓ కార్యాలయంలో సదరన్ క్యాంప్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నేడు ఉదయం 10గంటల నుంచి సదరన్ క్యాంప్ గర్రెపల్లి పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. కొత్తగా, ఇంతకు ముందు ఏ విధమైన పెన్షన్ రాని వారు, అంగవైకల్యం ఏర్పడిన వారు కాళ్లు, చేతులు విరగటం, పక్షవాతం, పోలియో, పైలేరియా, లెప్రసీ వలన అంగ వైకల్యం ఉన్న వారు సదరన్ క్యాంప్‌లో చూయించుకొని, సర్టిఫికేట్ పొందాలని పేర్కొన్నారు. కంటికి, చెవికి గానీ సంబంధించిన వాటికి చూడరని స్పష్టం చేశారు.

# ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త బొగ్గు గని కార్మికుల సమ్మె

## జాతీయ కార్మిక సంఘాల పిలుపును సింగరేణిలో విజయవంతం చేయాలి
## బొగ్గు సంస్థలను నిర్వీర్యం చేస్తున్న భాజాపా విధానాలను వ్యతిరేకించాలి
## సింగరేణిలో గెలుపొందిన ఎఐటియుసి, ఐఎన్‌టియుసి యూనియన్లు సమ్మె బాధ్యత తీసుకోవాలి.. సింగరేణిలో సిఐటియు పిలుపు




గోదావరిఖని, ప్రభాతవార్త.

దేశంలోని అన్ని బొగ్గు ఉత్పాదక సంస్థలను నిర్వీర్యం చేస్తున్న భారతీయ జనతా పార్టీ, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో పాల్గొని నిరసన తెలపాలని సిఐటియు పిలుపునిచ్చింది. అఖిల భారత సమ్మెకు సింగరేణిలో అన్ని యూనియన్లు కలిసి రావాలని సిఐటియు కోరింది. ఆదివారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర స్థాయి సంయుక్త సమావేశం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అధ్యక్షతన జరిగింది. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో తీసుకున్న నిర్ణయంకు ఐఎన్‌టియుసి, హెచ్ఎంఎస్, ఎఐటియుసి యూనియన్లు తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్ర స్థాయిలోనూ అన్ని యూనియన్ల అనుబంధ యూనియన్లు, ఫిబ్రవరి 16, 2024న జరిగే అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణిలో సమ్మెను విజయవంతం చేయడానికి గెలిచామని చెప్పుకుంటున్న ఎఐటియుసి, ఐఎన్‌టియుసిలు ముందుండి సమ్మెను విజయవంతం చేసి, కార్మిక సంఘాల ఐక్యతను చాటి చెప్పి మోడీ ప్రభుత్వం బొగ్గు రంగానికి చేసిన అన్యాయంను కార్మికుల్లో తీసుకొని రావడానికి పెద్దన్న పాత్ర పోషించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు రంగంలో తీసుకు వచ్చిన ఎంఎండిఆర్ చట్టం వలన ప్రభుత్వ రంగాలైన కోల్ ఇండియా, సింగరేణి ప్రైవేట్ పెట్టుబడి దారులతో సమానంగా వేలం పాటల్లో పాల్గొనాలనే చట్టం వలన మనకు అనుమతులు రావాల్సిన గనులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసి బొగ్గు రంగం లేకుండా చేయడంతోపాటు మనకు ఉన్న చట్టాలు లేకుండా చేసి దాచుకున్న సిఎంపిఎఫ్ డబ్బులకు వడ్డీ వేసే చట్టంతోపాటు భవిష్యత్‌లో అసలు సిఎంపిఎఫ్ యాజమాన్యం ఇవ్వకుండా చేసేలా ఉన్న ప్రయత్నాలను తిప్పికొట్టేలా కార్మిక వర్గం ఏకమై సమ్మె ద్వారా బుద్ధి చెప్పాలని తెలిపారు. మరోవైపు మతాన్ని అడ్డు పెట్టుకొని చేసిన తప్పులను కప్పి పుచ్చుకొని ముందుకు వస్తున్న బిజెపి విధానాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహా రావు, ఎస్.నాగరాజు, గోపాల్, కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి.మధు, ప్రచార కార్యదర్శి మెండే శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎర్రవల్లి ముత్యం రావు, సింగరేణి అన్ని బ్రాంచిల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు, పర్మినెంట్ కాంట్రాక్టు కార్మికులు దాదాపు వంద మంది పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబు ఆలోచనతో ప్రత్యేక శిబిరాల ఏర్పాటు

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ



ముత్తారం, ప్రభాతవార్త.

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆలోచనలతోనే జిల్లాలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తారం మండలంలోని దివ్యాంగులకు సదరన్ స్లాట్ బుకింగ్‌లో ఏర్పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మంత్రి శ్రీధర్‌బాబు సూచనలతో జిల్లా కలెక్టర్ సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. వికలాంగుకు సదరన్ సర్టిఫికేట్‌కు స్లాట్ బుకింగ్‌లో అవకాశం లభించకపోవడంతో నిజమైన లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో వారికి సదరం సర్టిఫికేట్ రావడం లేదని గుర్తించారని తెలిపారు. కార్యక్రమానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి దివ్యాంగులు అన్ని మండల కేంద్రాలలో పిహెచ్‌సి డాక్టర్లు, ఎంపిడిఓలు, డిఆర్‌డిఎలకు సంబంధించిన అధికారులు అందుబాటులో ఉంటారని, వారికి సంబంధించిన వెరిఫికేషన్ పూర్తి చేసి, వారి ఆధ్వర్యంలోనే స్లాట్ బుకింగ్ చేయడానికి నిజమైన లబ్ధిదారులకు సర్టిఫికేట్ అందజేయడానికి మార్పులు చేర్పులు చేయనున్నారని తెలిపారు. దివ్యాంగులు సదరన్ సర్టిఫికేట్ లేని వారు నేడు మండల ఆరోగ్య ఉప కేంద్రంలో జరుగబోయే వెరిఫికేషన్‌కు హాజరు కావాలని, సదరన్ సర్టిఫికేట్ స్లాట్ బుకింగ్‌ను కూడా అధికారులు ఆన్‌లైన్‌లో చేయనున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అయోధ్య శ్రీరామ జన్మభూమి ఉద్యమంలో కరసేవకి

## గోదావరిఖని నుంచి నాయకత్వం వహించడం గొప్ప అనుభూతి





గోదావరిఖని, ప్రభాతవార్త.

అయోధ్య శ్రీరామ జన్మభూమి ఉద్యమంలో కరసేవకి గోదావరిఖని నుంచి నాయకత్వం వహించడం గొప్ప అనుభూతి లభించిందని విశ్వహిందూ పరిషత్ నాయకులు గిరిధర్ లాల్ రాటి, ఈసంపల్లి వెంకన్న, నేరేడుకొమ్మ వెంకట్ స్వామిలు ఒక ప్రకటనలో తెలిపారు. అయోధ్య రామ జన్మ భూమి ఉద్యమంలో కర సేవ పిలుపుతో గోదావరిఖని నుంచి 30 మంది కర సేవకులకి నాయకత్వం వహించి, అయోధ్య వరకు ఎన్నో ఆటు, పోట్లు ఎదుర్కొని తీసుకెళ్లిన అయోధ్య ఉద్యమం రామగుండం నుంచి బయలు దేరి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాద్ నైని జైల్లో 15 రోజులు తిండి నిద్రాహారాలు లేక ములాయంసింగ్ కాంగ్రెస్‌ప్రభుత్వం హింసలకు గురి చేసిన ప్రాణాలకు తెగించి, తిరిగి వస్తామో రామో అని తెలిసి కూడా అయోధ్య కరసేవకు వెళ్లడం జరిగిందని వారు పేర్కొన్నారు. 1990లో కోల్‌కత్తాకి చెందిన రామ్ కొఠారి, శరత్ కొఠారి సోదరులను పోలీసులు మా కళ్ల ముందే కాల్చి చంపిన దృశ్యాలను చూసి మరింత సంకల్పంతో బాబ్రీ మసీదును తొలగించి, రాముని ఆలయం నిర్మించాలని సంకల్పం తీసుకున్నామని పేర్కొన్నారు. ఆ రోజు చేసిన ఉద్యమం ద్వార ఈ రోజు మా కళ్ల ముందే ఆలయం నిర్మించడం మా జీవితానికి ధన్యం అని, ఇంత గొప్ప అనుభూతి కలుగుతుందని జీవితంలో అనుకోలేదని వారు ఆనందం వ్యక్తం చేశారు. హిందూ సమాజానికి సేవ చేయడం, శ్రీరాముని ఆలయం నిర్మాణం హిందువుల ద్వారా స్వాభిమానాన్ని నిలబెట్టుకోవడంలో మా పాత్ర ఉన్నందుకు మా జీవితం ధన్యమైందని వారు ఆనంద బాష్పాలతో శుభాకాంక్షలు తెలిపారు.

# బిజెపి మండల నూతన అధ్యక్షున్ని సన్మానించిన బిజెపి నాయకులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం కెసిఆర్ నగర్ బిజెపి నాయకులు బిజెపి మండల నూతన అధ్యక్షుడిగా నియామకమైన శ్రీధర్ రావును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. అనంతరం సత్కరించిన బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి జనరల్ సెక్రటరీ అమరగొండ రాజు, బిజెవైఎం ఉపాధ్యక్షుడు ప్రసాద్, మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి నాగుల శ్రీనివాస్, అట్టిపాముల గణేష్, కటకం మధుసూదన్, సురేష్, రాజశేఖర్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

# లెనిన్ ఆశయాల వెలుగులో ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం




గోదావరిఖని, ప్రభాతవార్త.

లెనిన్ ఆశయాల వెలుగులో ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా పోరాడుదామని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు జెవి చలపతి రావు అన్నారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంఒల మార్క్సిస్ట్ మావో ఉపాధ్యాయుడు కమ్యూనిస్ట్ సిద్ధాంతకర్త విఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సభ నిర్వహించారు. సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు జెవి.చలపతి రావు ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్ట్ సిద్ధాంతాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చి ప్రజలకు విముక్తి కలిగించిన వ్యక్తి లెనిన్ అని, ఆయన ఆశయ సాధన కోసం ఈ దేశంలో ఉన్నటువంటి ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ ఈ దేశంలో సోషలిస్ట్ విజయాన్ని సాధించే లక్ష్యంతో పోరాట కర్తవ్యాలను రూపొందించుకొని ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు ఈ.నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో నాయకులు కె.రాజన్న, ఐ.కృష్ణ, ఎ.వెంకన్న, బి.అశోక్, చిలుక శంకర్, కొల్లూరి మల్లేష్, మేరుగు చంద్రయ్య, కాదాసి లింగమూర్తి, కె.జ్యోతి, బి.బుచ్చన్న, ఎం.దుర్గయ్య, ఎస్.రాజన్న, డి.బుచ్చయ్య, పి.రమేష్, ఎం.కొమురయ్య, ఎడ్ల రవి కుమార్, ఆరుముల్ల తిరుపతి, కె.ధర్మేందర్, ఎస్.తిరుపతి, కె.ఎల్లయ్య, బాలకృష్ణ, వి.సాంబయ్య, జె.రాజన్న, ఆర్.రాయమల్లు, బి.కొమురయ్య, రాయమల్లమ్మ, వి.రాజనర్సు, వినోద్ తదితరులున్నారు.

# మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుని పరామర్శ



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన దొరి రాములు గౌడ్, దాంపల్లి మల్లమ్మలు ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు ఆదివారం మృతుల కుటుంబాలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా కుటుంబాలను ఓదార్చి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్త పరిచారు. కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల కుమారస్వామి, సీనియర్ నాయకులు తాళ్లపల్లి విష్ణు గౌడ్, దంతరవేన రమేష్, ఏడుమేకల రాజయ్య, మాదాసి రాజయ్య, తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్, మాదాసి శ్రీకాంత్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాజీపేట పోచయ్య, గాజవీణ ఓంకార్, మద్దెల సమ్మయ్య, ఏడుమేకల రాజయ్య, సల్లూరి కిట్టు, మాతంగి రాజు, పంజాల రమేష్ తదితరులున్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసును సందర్శించిన మేడిపల్లి



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని అదివారం మొదటిసారిగా సందర్శించారు. ఈ మేరకు క్యాంపు భవనంలో రిపేరు పనులను, పెయింటింగ్ పనులను ఆయన పరిశీలించారు. త్వరగా పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల శాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, మాజీ ఎంపిపి గుర్రం భూంరెడ్డి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, జిల్లా కిసాన్ సెల్ ఫోరం అద్యక్షులు పురం రాజేశం, జిల్లా బిసి సెల్ ఉపాధ్యాక్షులు గుర్రం రమేష్‌గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు కడారి శంకర్, మండల ఉపాధ్యాక్షులు సంబోజి సునిల్, మాజీ సర్పంచ్ మునిగాల సుదీష్ణ సుధాకర్ గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, నాయకులు మునిగాల చందు, చీకటి కుమరస్వామి, నిజానపురం చందు, గుంటి స్వరూప, మాజీ సర్పంచ్ గుంటి మల్లయ్య, నిట్టు వేణు, పాకల నారాయణగౌడ్, పుల్యాల లక్ష్మారెడ్డి, కుర్మచలం రత్నాకర్, తదితరులు పాల్గోన్నారు.

# చొప్పదండి వార్త



# యువత ఆదర్శంగా నిలువాలి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి ప్రభాతవార్త:

నేటి నవీన నాగరికతలో యువత సమాజానికి అదర్శంగా నిలిచి కన్నవారి కళలను సాకారం చేయాలని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు పట్టణంలోని దుర్గభవాని ఫ్యామిలి రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటియువత స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థిక స్వవలంబన చెందాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉపాధి అవకాశాలను మెరుగు పర్చుకుని ఆర్థికంగా ఎదుగాలని సూచించారు. రెస్టారెంట్ నిర్వహకులు పొడల సతీష్‌కుమార్ గౌడ్‌ను అయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల శాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, మాజీ ఎంపిపి గుర్రం భూంరెడ్డి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, జిల్లా కిసాన్ సెల్ ఫోరం అద్యక్షులు పురం రాజేశం, జిల్లా బిసి సెల్ ఉపాధ్యాక్షులు గుర్రం రమేష్‌గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు కడారి శంకర్, మండల ఉపాధ్యాక్షులు సంబోజి సునిల్, మాజీ సర్పంచ్ మునిగాల సుదీష్ణ సుధాకర్ గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, నాయకులు మునిగాల చందు, చీకటి కుమరస్వామి, నిజానపురం చందు, గుంటి స్వరూప, మాజీ సర్పంచ్ గుంటి మల్లయ్య, నిట్టు వేణు, పాకల నారాయణగౌడ్, పుల్యాల లక్ష్మారెడ్డి, కుర్మచలం రత్నాకర్, కల్లెం నవీన్ కుమార్, తదితరులు పాల్గోన్నారు.

# రాగిరి రాములుగౌడ్‌కు నివాళులర్పించిన పలువురు ప్రజాప్రతినిధులు



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

మాజీ సీనియర్ మంత్రి గొడిసెల రాజేశంగౌడ్ చిన్న వియ్యంకులు, చిన్న కుమారుడు రణధీర్ గౌడ్ మామ అయినటువంటి రాగిరి రాములు గౌడ్ దశదినకర్మ ఆదివారం హైదరాబాద్ సుర్వి బాబయ్య గార్డెన్స్ రాంపల్లి క్రాస్ రోడ్ నాగారం సికింద్రాబాద్‌లో దశదినకర్మకు విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు తెలిపిన మాజీ సీనియర్ మంత్రి గొడిసెల రాజేశంగౌడ్, పాశం నరేంధర్‌గౌడ్, వేదపతి, గొడిసెల రణధీర్‌గౌడ్, విజయలక్ష్మి వారితో పాటు మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి లోకాయుక్త డైరెక్టర్ అండ్ లీగల్ నవమోహన్‌రావు, రిటైర్డ్ జడ్జి బలరాం, మాజీ ఎమ్మెల్యే కోడూర్ సత్యనారాయణగౌడ్, నాగారాం కార్పొరేటర్ పావనిరెడ్డి, రిటైర్డ్ డిఎస్పీ నాగేశ్వరరావుగౌడ్, ఇబ్రహీంపట్నం, మాజీ సమితి ప్రెసిడెంట్ లక్ష్మిపతిగౌడ్, జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు పుల్లూరి సత్యనారాయణ, రంగపేట మాజీ సర్పంచ్ మద్దెల ఆనంద్, సల్లూరి రాజుగౌడ్, సాగర్‌గౌడ్, తదితర నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# నాడు బాబ్రీ మసీదు విధ్వంసంలో తండ్రి జంగ చక్రధర్ రెడ్డి

## నేడు రామ మందిర నిర్మాణంలో తనయుల ఆర్థిక చేయూత

## చక్రధర్‌కు దక్కిన అరుదైన గౌరవం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

నాడు బాబ్రీ మసీదు కూల్చివేతలో తండ్రి ముఖ్య పాత్ర పోషించగా, నేడు రామ మందిరం నిర్మాణానికి తనయుల ఆర్థిక చేయూతనందించి, అభినందనలు పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లికి చెందిన జంగా చక్రధర్ రెడ్డి 1992 డిసెంబర్ 6న అయోధ్యలో బాబ్రీ మసీద్ కూల్చివేత విధ్వంసంలో పాల్గొనగా, నేడు ఆయన కూమారుడు జంగా అభిరామిరెడ్డి, చిన్నారులు జంగ సాయి స్నేహితుడు వారు దాచుకున్న డబ్బులను రామ మందిర నిర్మాణానికి విరాళంగా అందించి పలువురితో అభినందనలు పొందుతున్నారు. అయోధ్యలో వివాదాస్పద బాబ్రీ మసీదు కూల్చివేతలో 1992 డిసెంబర్ 6న జంగ చక్రధర్ రెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు 1990లో ఉత్తరప్రదేశ్‌లో ములయం సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అయోధ్యలో కర సేవకు బయలు దేరిన కర సేవకులను ములయం సింగ్ ప్రభుత్వం ముందస్తుగా రైలులో ఉత్తర ప్రదేశ్‌కు చేరుకోగానే కర సేవకులను అరెస్ట్ చేసి జైల్లో పెట్టి అయోధ్యకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని 1992లో నవంబర్ 23న కొంత మంది రామ భక్తులను కర సేవకులను ముందస్తుగా ప్రయాణికుల వారిగా ఎవరికి అనుమానం రాకుండా అయోధ్యకు కొన్ని రోజుల ముందే పంపించారు. అయోధ్యకు ముందస్తుగా వెళ్లిన వాళ్లలో పెద్దపల్లి పట్టణానికి చెందిన జంగ చక్రధర్ రెడ్డి ఉన్నారు. 1992లో బిజెపి ప్రభుత్వం ములయం సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అయోధ్యకు బయలు దేరిన కర సేవకులను ఎక్కడ ఆపలేదు. 1992 డిసెంబర్ 6 వరకు అయోధ్యలోనే ఉండి బాబ్రీ మసీదు విధ్వంసంలో పెద్దపల్లి పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు జంగా చక్రధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆ తరువాత 2023లో అయోధ్యలో గుడి నిర్మాణంలో భాగంగా చక్రధర్ రెడ్డి కుమారుడైన జంగా అభిరామిరెడ్డి, జంగ సాయి స్నేహిత్ రెడ్డిలు వారు దాచుకున్న డబ్బులను సేవా భావంతో రామునిపై అభిమానంతో అయోధ్య గుడి నిర్మాణం కోసం విరాళంగా భక్తి భావాన్ని చాటుకున్నారు. అయోధ్య రామయ్య ఆలయ నిర్మాణంలో ఒక హిందువుగా తన కుటుంబం భాగస్వామ్యులు కావడంతో జంగా చక్రధర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాడు తండ్రి, నేడు తనయులు రామ మందిర నిర్మాణం కోసం భక్తి భావాన్ని చాటి, విరాళాలు అందించి, తమ వంతు సహాయ, సహకారాలు అందించిన జంగా చక్రధర్ రెడ్డి కుటుంబాన్ని పలువురు అభినందిస్తున్నారు.

# అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా లచ్చయ్య



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా కుమ్మరి లచ్చయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం అంబేద్కర్ సంఘ భవనంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా లచ్చయ్య, ఉపాధ్యక్షులుగా మహాంకాళి దాస్, కార్యదర్శిగా లింగంపల్లి బాబు, కార్యవర్గ సభ్యులుగా కుమ్మరి ఆశయ్య, మల్యాల నర్సయ్య, మహాంకాళి లచ్చయ్య, గొర్రె రామస్వామి, గసికంటి శ్రీనులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు సన్మానించారు.

# బిజెపి బైక్ ర్యాలీ రాజారాంపల్లి పెట్రోల్ బంక్ నుండి



ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం నుండి మల్లారెడ్డి పెట్రోల్ బంక్ నుంచి బిజెపి ఎస్ కుమార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.15 గ్రామాల హనుమాన్ టెంపుల్‌లో కొబ్బరికాయలు కొడుతూ జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ డిజె చప్పుళ్లతో ద్విచక్ర వాహనాలతో ర్యాలీలో పాల్గొన్న ఎండపల్లి మండల అధ్యక్షులు రావు హనుమంతరావు,కొత్తపేట సర్పంచ్ కొమ్ము రాంబాబు,బిజెపి కన్వీనర్ సత్యం,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

# వచ్చే ఐదు ఆదివారాలు రాత్రి భక్తులకు నిరంతర దర్శనం

## సమ్మక్క సారలమ్మ జాతర దృష్ట్యా రాజన్న ఆలయ అధికారుల నిర్ణయం

వేములవాడ, ప్రభాతవార్త.

ఫిబ్రవరి నెలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఈ నెల 21, 28, ఫిబ్రవరి 4, 11, 18వ తేదీ ఆదివారాల్లో రాత్రి నుంచి తెల్లవార్లు ఆలయం తెరిచి నిరంతర దర్శనం ఉంటుందని ఆలయ అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిర శ్రీరాములు తెలిపారు. భక్తులు నిరంతరాయంగా కోడె మొక్కుబడి, దర్శనం చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

# మానవాళి మనుగడకు కమ్యూనిజమే దిక్సూచి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రపంచ మానవాళికి కమ్యూనిజం దిక్సూచి అని సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్ అన్నారు. ఆదివారం స్థానిక భాస్కర్ రావు భవన్‌లో ప్రపంచ కమ్యూనిస్ట్ యోధుడు విఐ లెనిన్ శత వర్ధంతి సభను సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఐ లెనిన్ చిత్ర పటానికి సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గోవర్ధన్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లెనిన్ చూపిన దారిలో ప్రతీ ఒక్క కార్యకర్త నడవాలని, కమ్యూనిస్ట్ పార్టీని బలోపేతం చేయడమే లెనిన్‌కు నిజమైన నివాళులని వారన్నారు. సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు మార్కపురి సూర్య అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి కార్యక్రమంలో నాయకులు మాటేటి శంకర్, బి.కనకయ్య, శనిగరపు చంద్రశేఖర్, తొడుపునూరి రమేష్ కుమార్, ప్రీతం, పడాల కనకరాజు, పర్లపల్లి రామస్వామి, ఉప్పులేటి తిరుపతి, గుంపుల కుమారస్వామి, వెంకట రెడ్డి, అబ్దుల్ కరీం తదితరులున్నారు.



## విఘ్నేశ్వర ప్లైవుడ్ సెంటర్‌లో షార్ట్ సర్క్యూట్

*నల్లగొండ అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న విఘ్నేశ్వర ప్లైవుడ్ సెంటర్‌లో ఆదివారం షార్ట్ సర్క్యూట్ చోటుచేసుకుంది. ఆదివారం సెలవు కావడంతో షాపును మధ్యాహ్నం వరకు తెరిచి మూసి వేశారు. సాయంత్రం సమయంలో షాపులో మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు షాపు నిర్వాహ కులకు సమాచారం అందించడంతో అక్కడికి వచ్చి చూసే సరికి షాపులో న్న సామాగ్రి సగభాగం కాలిపోయింది. వెంటనే ఫైర్ స్టేషన్‌ను సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది ఫైరింజన్ ద్వారా మంటలను అదుపులోకి తెచ్చారు. షార్ట్ సర్క్యూట్‌తో షాపులోని సామాగ్రి కాలిపోవడంతో రూ.25లక్షల వరకు నష్టం జరిగినట్లు షాపు యజమాని పోలోజు రామకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వం తనకు నష్టపరిహారం అందించి ఆదుకోగలరని బాధితుడు రామకృష్ణ విలపిస్తూ ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త:*



చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1993 94 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమ్మేళనంను ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి సంఘటనలు ఒకరితో మరొకరు పంచు కున్నారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన ఉపాధ్యాయులు యాదయ్య, గోవర్ధనచారి, మల్లికార్జున్, నర్సింహాచారిలను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పొనుగోటి నాగేశ్వర్‌రావు, తోకల సత్తిరెడ్డి, చింతపల్లి నర్సింహ్మ, తిరుపాల యాదగిరి, మన్నెం సైదులు, యేళ్ళ చంద్రశేఖర్, ఇబ్రహీం, పోశబోయిన సైదమ్మ, ఇమ్మడి జ్యోతి, మంజుల, నాగమణి, శ్రీవిద్య తదితరులు ఉన్నారు.

## జిల్లా అధ్యక్షున్ని కలిసిన నాయకులు

*చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డిని చిట్యాలకు చెందిన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించారు. ఈకార్య క్రమంలో పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు మాసశ్రీనివాస్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, చికిలమెట్ల అశోక్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్ గౌడ్, చిట్యాల పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి గంజిగోవర్ధన్, జయారపు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## బిజెపి నూతన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డికి ఘన సన్మానం

**చండూరు,21జనవరి,ప్రభాతవార్త:** బిజెపి నల్లగొండ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులై నేడు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డిని ఆదివారం బిజెపి పార్టీ నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.



## నేడు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం

*చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త:*

పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాయలంలో అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా సోమవారం రోజున శ్రీ కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శీలా సత్యనారాయణ, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజివెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి,సాయిరెడ్డి ప్రతాప్‌రెడ్డి,జిట్టా శేఖర్ వరకాంతం నర్సిరెడ్డిలు ఆదివారం తెలిపారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## చిట్యాల వాసికి పుడమి సాహిత్య అవార్డు

*చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త:*



చిట్యాల వాసికి పుడమి సాహిత్య వేదిక అవార్డు లభించింది. వేదిక ఐదో వార్షికోత్సవం సందర్భంగా పుడమి మీసేవ రత్న అవార్డులను ప్రక టించారు. 32 సంవత్స రాలుగా విద్యా రంగంలో సేవ చేస్తున్నందుకు కాసుల ఆంజ నేయులు గౌడ్‌కు ఈ అవార్డును అంద జేశారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆంజనేయులును అభినందించారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ పునఃనిర్మాణానికి విరాళం

*గుర్రంపోడ్, జనవరి 21, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండలంలోని కొప్పోలు గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పునఃనిర్మాణానికి అదే గ్రామానికి చెందిన కజ్జం సుధాకర్ జ్యోతి, కజ్జం శివశంకర్ సౌమ్య, కజ్జం దినేష్ నిత్య దంపతులు రూ. 101116లు దేవాలయ కమిటీకి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ పునఃనిర్మాణంలో తమ వంతు సహాయం చేయడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుగుడు జ్యోతి లింగారెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బల్గూరి రమేష్‌గౌడ్, అయితగోని వెంకటేశ్వర్లు, తేలుకుంట్ల రవికుమార్, మామిడ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*బీబీనగర్, జనవరి 21 ప్రభాతవార్త*




వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకే చోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తి అయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారాలు, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. 18 ఏళ్ల తర్వాత బాల్య మిత్రులు ఒక చోట కలుసుకోవడం చెప్పుకోలేని అనుభవం. కొండమడుగు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2005-2006 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ప్రైడ్ రిసార్ట్స్‌లో ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.సమ్మేళనం నిర్వహించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఇందిరా, పూర్వ విద్యార్థులు కసుకబోయిన కిషోర్, కడెం కృష్ణకుమార్, బాలక్రిష్ణ, కడెం కుమార్, నరేష్, మున్నా, మహేష్, విజయకుమార్‌గౌడ్, అనిత, భార్గవి, నస్రీన్, అనూష, స్వప్న, మానస, గీత, ప్రగతి, లావణ్య, పారిజాత, కల్పన, సుమలత, అమరావతి, గణేష్ తదితరులున్నారు.

## బిఎస్‌పి మండల అధ్యక్షునిగా నర్సింగ్‌రావు

*బీబీనగర్, జనవరి 21 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల బిఎస్‌పి పార్టీ మండల అధ్యక్షునిగా కొండమడుగు గ్రామానికి చెందిన రాంపల్లి నర్సింగ్‌రావు నియామకం చేస్తూ పార్టీ నియోజకవర్గ అధయ క్షులు గుండు కృష్ణగౌడ్ నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం తనవంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు కృషి చేసిన జిల్లా అధ్యక్షులు కనకుంట్ల పాండు, నియోజవకర్గ అధ్యక్షులు గుండు కృష్ణగౌడ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక సీతారామస్వామి దేవాలయం నేడు ప్రత్యేక పూజలు

*చండూరు,21జనవరి,ప్రభాతవార్త:*



అయోధ్యలో సోమవారం జరగబోయే బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రధాన మంత్రి పిలుపు మేరకు ఆలయాలను శుద్ధి చేస్తున్నారు. ఇందులోభాగంగా చండూరు పట్టణంలో గల శ్రీ సీతారామ స్వామి దేవాయలయం,పరిసర ప్రాంతాలను , ధ్వజ స్తంభం ఇతర ప్రాకారాలను ఆదివారం నీటితో శుద్ధి చేశారు. దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం , చండూరు మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తడకమళ్ల శ్రీధర్,పట్టణ గౌడ సంఘం ఉపాధ్యక్షులు పందుల సత్యం గౌడ్, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు కొలుగూరి రాంగోపాల్ సాగర్, నల్ల సత్యనారాయణ, చెరుపల్లి వెంకటేశం, భక్తాంజనేయ భజన సంఘం అధ్యక్షులు కొంపల్లి అచ్చాలు, రాపోలు సత్తయ్య, దళిత సంఘం జిల్లా నాయకులు ఇరిగి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ క్యాన్సర్ గడ్డలను తొలగించిన సంజీవని వైద్యబృందం

*దేవరకొండ,21జనవరి,ప్రభాతవార్త:*



డిండి మండలం కొట్ట తండాకు చెందిన మంగ్లీ అనే మహిళ గత కొద్దిరోజులుగా దగ్గు, కడుపునొప్పితో తీవ్ర అస్వస్థతకు గురికాగా, కుటుంబ సభ్యులు దేవరకొండలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కృష్ణను సంప్రదించారు.మంగ్లీకి సంబంధిత పరీక్షలు నిర్వహించి కిడ్నీ క్యాన్సర్‌గా గుర్తించారు. అనంతరం అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో లాప్రోస్కోపీ నిర్వహించి కిడ్నీ నుండి గడ్డలను తొలగించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేమంగా మంగ్లీ బయటపడినందుకు కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేసి ,డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.మారుమూల ప్రాంతమైన దేవరకొండ పట్టణంలోకూడా పెద్ద పెద్ద నగరాలకు ఏమాత్రం తీసిపోకుండా అత్యంత ఆధునిక వైద్యవిధానాలను అనుసరిస్తూ అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందిసూనత పేద ప్రజలపాలిట సంజీవనిలా మన్ననలు పొందుతున్నందుకు ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణను అభినందించారు. ఈ ఆపరేషన్‌లో డాక్టర్లు వినయ్, యుగంధర్‌రెడ్డినడ, జవహర్, వైద్య సిబ్బంది నాగ, నందు, శాంతి, శివ , తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

# మంథనిలో నేడు రామభక్తుల భారీ శోభయాత్ర

## - అయోధ్య విగ్రహాప్రతిష్ట తిలకించటానికి భారీ స్క్రీన్ల ఏర్పాటు

మంథని - ప్రభాతవార్త

అయోధ్య రామమందిరంలో శ్రీరాముని విగ్రహా ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలో విశ్వహిందూ పరిషత్తుతో పాటు శ్రీ అయ్యప్ప భక్తుల ఆధ్వర ్యంలో బారీ శోభయాత్ర ఏర్పాటు చేశారు. అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ట కార్యక్రం పూర్తి అయిన తరువాత పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి భారీగా భక్తులు శ్రీరాముని ఉత్స వ విగ్రహాలతో శోభయాత్రను నిర్వహించనున్నారు. అదేవిధంగా శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయం వద్ద భారీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసి అయోధ్యలో జురుగుతున్న శ్రీరాముని విగ్రహా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నేరుగా తిలకించే విధంగా ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నాం 1గంట నుండి శ్రీ అయ్యయ్ప దేవాలయం నుండి వేలాది మంది భక్తులు శ్రీరాముని శోభయాత్రలో పాల్గొనే విధంగా నిర్వామకులు అయ్యప్పదేవాలయం కమిటీ సభ్యులు ఒడ్నాల శ్రీనివాస్,




ఎంఎస్ రెడ్డి, అయిలయ్య, జేజుబాబు, భద్రయ్యలు అన్ని ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయం వద్ద ఏర్పాట్లను విశ్వహిందూ పరిషత్తు అధ ్యక్షుడు కొత్త శ్రీనివాస్, సభ్యులు మాడిశెట్టి సురేందర్, స్వామి, మేడగోని రాజమౌళిగౌడ్, గర్రెపల్లి వెంకన్న తదితతరులు పర్యవేక్షిస్తున్నారు. సాయంత్రం భక్తులకు అయ్యప్పస్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలను పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనని విజయవంతం చేయాలని వారుకోరారు.

# భాగవత సప్తాహాం వింటే జన్మ సార్ధకమవుతుంది

## మంగళలం పల్లి వేణుగోపాల శర్మ

మంథని - ప్రభాతవార్త

భాగవత సస్తాహాం వింటే మానవుని జీవితం సార్థకమవుతందని వేదమూర్తులు మంగళంపల్లి వేణుగోపాల శర్మ అన్నారు. వేదగడ్డగా పేరుగాంచిన మంథని పట్టణంలో ఆదివారం దాహగం లింగన్న జ్యోతి స్వగృహాంలో నిర్వహించబడుతున్న బాగవత సప్తాహాం సందర్బంగా ఆయన మాట్లాడారు. మానవుడు తన జీవితంలో ఆధ్యాత్మికత పట్ల మనసును కేంద్రీకరిస్తే దానిలో ఉండే ఆనందం వర్ణణాతీతమన్నారు. భాగవతంలో శ్రీకృష్ణుని ప్రబోదాలు విన్నటువంటి వారు జీవితాన్ని సార్థకతం చేసుకోవాలనే తపన ఉంటుందన్నారు. మనిషి పుట్టినప ్పటినుండి మరణించే వరకు ఏది చేయాలో ఏది చేయకూడదో భాగవతం విన్నవారికి అవగాహన



ఉంటుందన్నారు. భాగవతం విన్నవారు దానిలోని భావాన్ని జీవితంలో ఆచరిస్తే జీవితాన్ని సార్థకత చేసుకున్న వారవుతారన్నారు. ప్రస్తుతం ఆధ్యాత్మికతపైన ప్రతి ఒక్కరు ఆసక్తి చూపటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు పాల్గొని భాగవతాన్ని విన్నారు.

# నేడే అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణ: ప్రతిష్ట

## -ముస్తాబైన కరీంనగర్ మహా శక్తి ఆలయం

కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:

ఐదు శతాబ్దాల కల నెరవేరబోతోందని, ఎన్నో ఏళ్లుగా ఎదరు చూస్తున్న రోజు రానే వచ్చిందని, జన్మభూమిలో రామయ్య కొలువుదీరబోతున్నాడని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. 150కిపైగా దేశాల్లో నివసిస్తున్న హిందువులంతా అయోధ్యలో జరగబోయే శ్రీరామచంద్రుడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ మహోత్స వాన్ని వీక్షించేందుకు బిలియన్ కన్నులతో ఆసక్తితో ఎదురు చూస్తున్నరని చెప్పారు. కరీంనగర్ నగరంలోని చైతన్యపురి మహాశక్తి ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన ఆదివారం తెలిపారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు జిల్లాలోని యువత హిందూ భక్తులంతా మహాశక్తి ఆలయం వద్దకు రాబోతున్నారని తెలియజేశారు. రామదండుకు కన్నుల పండుగ చేసేందుకు మహాశక్తి ఆలయ నిర్వాహకులు అమ్మవారి ఆలయం వద్దే సైతిక(ఇసుకతో నిర్మించిన) అయోధ్య రామాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేగాకుండా విద్యుత్ దీపాలతో మహాశక్తి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసినట్లు వెల్లడించారు. మరోవైపు జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు విద్యారణ్య భారతి స్వామి దివ్య ఆశీస్సు లతో సోమవారం ఉదయం 9 గంటలకు రామనామ సంకీర్తన, శ్రీ రామరక్షాస్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణం, సీతారామచంద్రస్వామి అభిషేకం, మన్యు సూక్త హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కరీంనగర్‌కు చెందిన సైతక శిల్ప కళాకారుడు ఆకుల వెంకటేష్ మహాశక్తి ఆలయం వద్ద ఎలాంటి రసాయనాలు ఉపయోగించకుండా 10 అడుగుల ఎత్తు, 15 అడుగుల



వెడల్పుతో ఇసుకతో అయోధ్య రామమందిరాన్ని రూపొందించినట్లు చెప్పారు. నేడు(22న) సాయంత్రం నుండి భక్తులు తిలకించడానికి సైకిత రామాలయాన్ని రూపొందించమన్నారు. శతాబ్దాల కల నెరవేరబోతున్న శుభ ఘడియలు ఆసన్నమైనందున హిందూ బంధువులంతా నేడు శ్రీరామచంద్రుడి విగ్రహ ప్రాణ ప్రతిష్టను వీక్షిస్తూ దీపావళి సంబురాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కరీనంరగ్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని హిందువులంతా నేడు సాయంత్రం కరీంనగర్ చైతన్యపురి మహాశక్తి అమ్మవారి ఆలయం వద్దకు రావాలని కోరారు. అక్కడ రూపొందించిన అయోధ్య రామాలయ సైకిత ఆలయాన్ని సందర్శించుకున్న అనంతరం నేరుగా తెలంగాణ చౌక్‌కు తరలివచ్చి టపాసులు కాల్చి సంబురాలు చేసుకోవాలన్నారు. అంతేగాకుండా కరీంనగర్ సహా హిందూ బంధువులంతా సోమవారం సాయంత్రం 6 గంటలకు ఒక్కొక్కరు తమ తమ ఇండ్లలో 5 రామ జ్యోతులను వెలుగించాలని పిలుపునిచ్చారు.

## హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:

అయోధ్య రామమందిర విగ్రహా ప్రాణప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా అయోధ్య సేవా సమితి ఆధ్వర్యంలో నగరంలోని రాంనగర్ మార్క్ఫెడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమానికి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, 5 లక్షల పుష్పములతో శ్రీ సీతారామచంద్ర స్వామికి పుష్పార్చన నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరబ్రహ్మానందగిరి స్వామిజీ, కూర్మాచలం సంతోష్ కుమార్ ఆచార్యులు, భోగ శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, నాయకులు కర్ర సూర్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో కాశయ జెండాల పంపిణీ

రుదర్ంగి ప్రభాతవార్త :



అయోధ్యలో నేడు (జనవరి 22న) నిర్వహించే శ్రీరాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో అందించిన కాశయ జెండాల శ్రీరామ భక్తులు శనివారం రుద్రంగి మండల కేంద్రంలో కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం రోజున అయోద్య రామ మందిరంలో బాల రాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా ప్రతి ఇంటిపై కాశయ జెండాలను ఏగురవేయాలన్నారు. శ్రీరాముడి ప్రాణప్రతిష్ట అనంతరం అక్షింతలను అశీర్వచనంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యకమ్రంలో జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు అభిలాష్, వెంకటష్, గణేష్, ఆనందం, యాదయ్య, గంగాధర్ నర్స రెడ్డి, రమేష్, ప్రభాకర్, శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్

సిరిసిల్ల బ్యూరో, జనవరి 21, ప్రభాతవార్త :

బిఆర్‌ఎస్ పార్టీ మాజీ కౌన్సి లర్‌తో పాటు పలువురు నాయకులు కెకె మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బిఆర్‌ఎస్ మాజీ కౌన్సి లర్ రాగుల జగన్, శాలివాహన సంఘం నాయకులు అన్నారపు శ్రీనివాస్, రాగుల ప్రకాష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కెకె మహేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయానలి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకునూరి బాల్‌రాజు, సూర దేవరాజ్, సామల దేవదాస్, కల్లూరి చందన, వెల్ముల తిరుపతి రెడ్డి, అడ్డగట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం పిఆర్‌ఓను కలిసిన కాంగ్రెస్ నాయకుడు ప్రసాద్

సిరిసిల్ల బ్యూరో, జనవరి 21, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిఆర్‌ఓ బొలుగం శ్రీనివాస్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకుడు మ్యాన ప్రసాద్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సిరిసిల్ల పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్ ఇటీవల సిఎం పిఆర్‌ఓగా నియమితులైన శ్రీనివాస్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షునిగా అడ్డగట్ల శంకర్

సిరిసిల్ల బ్యూరో, జనవరి 21, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ ప్రధాన ఉపాధ్యక్షునిగా అడ్డగట్ల శంకర్‌ను నియమిస్తూ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం నియమాక పత్రాన్ని శంకర్‌కు అందజేశారు. తన నియమాకానికి సహకరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, నాయకులు వైద్య శివప్రసాద్, రాపెల్లి లక్ష్మినారాయణ, గోలి వెంకటరమణ, ఆకునూరి బాల్‌రాజు, వెల్మల తిరుపతి రెడ్డి, దుబాల వెంకటేశం, గడ్డం నర్స య్య, కాముని వనితలకు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# నేత్రపర్వంగా ఏకాదశి మహాయజ్ఞం

కట్టంగూర్,జనవరి 21, (ప్రభాతవార్త

లోక సుభిక్షం కోసం జిల్లాలోనే ఏకైక శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంగా వాసికెక్కిన కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంలో తలపెట్టిన వార్షిక శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పక్ష (15వ) మహాయజ్ఞ కార్యక్రమం నేత్ర పర్వంగా జరిగింది. ఉత్తరాయణ పుణ్యకాలం ప్రవేశించిన అనంతరం వచ్చే తొలిఏకాదశి (పుత్రదా ఏకాదశి)ని పర్వదినంగా భావించి మరింత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈసందర్భంగా శ్రీలక్ష్మీనారాయణ స్వామివారితోపాటు శ్రీ కనకదుర్గాదేవి, శ్రీచక్రం, శివలింగాలకు పంచామృత అభిషేకాలు చేశారు. ఆలయ పూజారి శ్రీరామదుగు శ్రీనివాసశర్మ,కౌలకొహిత్‌శర్మల ఆధ్వర్యంలో యాగక్రతువును శాస్త్రోక్తంగా జరిపించారు. శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి జపాన్ని జపిస్తూ ఏకాదశి యజ్ఞాన్ని నిర్విఘ్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ఏకాదశి యజ్ఞ కార్యక్రమం ఎంతో విశిష్టమైనదని, ముక్తిని ప్రసాదించడంతోపాటు కోరిన కోర్కెలను నెరవేర్చి శుభ ఫలితాలను అందిస్తుందన్నారు. ప్రతి ఏకాదశి రోజున యజ్ఞం నిర్వహించే భాగ్యం మన ఆలయంలో కలగడం పూర్వ జన్మ



సుకృతంగా భావించాలన్నారు. ఈపూజా కార్యక్రమాల్లో కడవేరు మల్లికార్జున్ కృష్ణవేణి, రెడ్డిపల్లి సైదులు సైదమ్మ, ఇల్లందుల కృష్ణమూర్తి మనెమ్మ,కొత్త రామ్మూర్తిశోభ, రాపోలు వెంకటేశ్వర్లులక్ష్మి దంపతులతో పాటు గుడిపాటి పద్మ, భువనగిరి పద్మ, కొంపెల్లి మంగమ్మ,మాజీ సర్పంచ్ జెల్లా అంజమ్మ,జెల్లా ఇందిరమ్మ, లక్ష్మమ్మ, కాపుగంటి రాజ్యం, ఇల్లందుల స్వరాజ్యం, పబ్బతి రాజ్యలక్ష్మి, పోగుల పెంటమ్మ,ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్,జనవరి 21, (ప్రభాతవార్త

ఉచిత వైద్యశిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం కట్టంగూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రివర్ నిమ్స్ హాస్పిటల్ నల్లగొండ, సుందరయ్య విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో మండలంలోని అయిటిపాముల గ్రామ పంచాయతీ పరిధిలోని గంగదేవునిగూడెం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ప్రజలు వైద్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పేద ప్రజలు ఉచిత వైద్యాలను, ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులంతా ఏకమై ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీని ఏర్పాటు చేసుకోవడం మంచి పరిణామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయో గించుకోవా లన్నారు. దళారు వ్యవస్థ లేకుండా నేరుగా రైతులే తాము పండించిన పంటలు అమ్ముకోవచ్చునన్నారు. ఇందుకు తనవంతు పూర్తి సహకారంతో పాటు ప్రభుత్వ సహకారం కూడా తీసుకువస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 7మంది స్పెషలిస్ట్ డాక్టర్స్‌తో కూడిన వైద్య బృందం వచ్చారు. ఈశిబిరానికి దాదాపు 800మంది రైతులు రాగా వారందరికి ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, పరీక్షలు నిర్వహించి, విలువైన మందులను అందించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా నాబార్డు డిడియం



ఎం.వినయ్‌కుమార్, నల్గొండ మాజీ శాసనసభ్యులు సంద్యాల నరసింహారెడ్డి,కట్టంగూర్ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య,ఉద్యానవన శాఖ నకిరేకల్ క్లస్టర్ అధికారి రావుల విద్యాసాగర్, ఐఆర్డిఏస్ రమేష్ రెడ్డి,ఎఫ్‌పీఓ చైర్మన్ చౌగోని సైదమ్మ, మాజీ జడ్పీటీసి,ఎంపిటిసి2 మాద యాదగిరి,పిసిసి డెలిగేట్, మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, ఏపీఓ డైరెక్టర్లు పాల్వాయి లింగారెడ్డి, అనంతరెడ్డి, ధర్మారెడ్డి, కొమ్ములాజు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కట్టంగూర్,జనవరి 21, (ప్రభాతవార్త

మండలకేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యాక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు మండల తహశీల్దార్ దొంకెన స్వప్న తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను మండల తహశీల్దార్ వెల్లడిస్తూ లబ్ధిదారులు సకాలంలో మండల తహశీల్దార్ కార్యాలయానికి హాజరై చెక్కులను పొందాలని సూచించారు.

## కట్టంగూర్‌లో ఇంటింటికి అక్షింతల వితరణ

కట్టంగూర్,జనవరి 21, (ప్రభాతవార్త



మండలకేంద్రమైన కట్టంగూర్‌లో ఆదివారం ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతల వితరణ కార్య క్రమాన్ని చేపట్టారు. ఈసం దర్భ ంగా బిజెపి మండల నాయకులు సిద్దగోని మల్లిఖార్జున్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిభావంతో ఈ కార్య క్రమాలను చేపట్టాలని, సోమవారం ప్రతి ఒక్కరు దైవభక్తితో శ్రీరామున్ని కొలవాలని, ప్రత్యేక పూజలతో శ్రీరామజపాన్ని ఆల పించాలన్నారు. సాయంత్రం ప్రతి ఇంటి గుమ్మం ముందు ఐదు దీపాలను వెలిగించాలన్నారు. గ్రామంలో భక్తిభావం పెంపొందించేందుకే ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మల్లిఖార్జున్‌గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో యర్గాల మల్లేష్‌గౌడ్, పర్నె సంతోష్‌రెడ్డి, బత్తిని నాగరాజుగౌడ్, పెద్ది సతీష్, అంతటి సతీష్, అంతటి రామకృష్ణ, కటికం గణేష్, సుంకరబోయిన వేణుకుమార్, సుంకరబోయిన మహేష్ తదితరులు పాల్గొని ఇంటింటికి అక్షింతలను అందజేశారు.

## టీఎస్‌యూటీఎఫ్ అనుముల మండల నూతన కమిటీ ఎన్నిక

హాలియా, (ప్రభాతవార్త. జనవరి 21:




టీఎస్‌యూటీఎఫ్ అనుముల మండల నూతన కమిటీని ఆదివారం హాలియాలోని పెన్షనర్ భవన్‌లో నిర్వహించిన మండల మహాసభలో ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులుగా మన్నెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా చింతపల్లి రవీందర్, ఉపాధ్యక్షులుగా చెన్ను వెంకటరెడ్డి, మచ్చ సునీత, కోశాధికారిగా సలిగంటి ప్రతాప్, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ కన్వీనర్‌గా మద్దెల ప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎన్.సురేష్‌కుమార్, కార్యదర్శులుగా రజియాబేగం, కందుల శ్రీదేవి, లూసి మేరి, ఝాన్సీ, గంగాధరాచారి, శ్రీనివాస్, భాస్కర్, కృష్ణ, రాజా, ఆడిట్ కమ్యునిటీ కన్వీనర్‌గా యాదయ్య, వీవోటీటీ కన్వీనర్‌గా నరేష్‌కుమార్, మహిళా కన్వీనర్‌గా దుస్సా మహేశ్వరీ, గౌరవ సలహాదారులుగా శ్రీనయ్య, దాస వెంకన్న, కొడుమూరు వెంకట్‌రాంరెడ్డి, బాణాల వెంకటేశ్వర్‌రావు, షరీప్, ప్రశాంతకుమార్, లింగయ్య, దయాకార్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి వద్యా రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, పెరుమాళ్ల వెంకటేశం, రాచమళ్ల రమాదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపిడిఓ సునీత

కట్టంగూర్, జనవరి 21,(ప్రభాతవార్త



వార్త తెలుగుజాతీయ దినపత్రిక 2024 నూతన సంవత్సరపు క్యాలెండర్‌ను శనివారం కట్టంగూర్ ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ. పోరెండ్ల సునీత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సునీత మాట్లాడుతూ వార్త దినపత్రిక వాస్తవికత వార్తలను దినపత్రిలో అందిస్తూ ప్రజల మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, ఎపిఓ కడియం రాంమోహన్,సీనియర్ అసిస్టెంట్ మంజుల, టైపిస్టు వాణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీరామ తారక మహాయజ్ఞం

కట్టంగూర్,జనవరి 21, (ప్రభాతవార్త

అయోధ్య భవ్య మందిరంలో బాల రాముడి ప్రతిష్టాపన శుభవేళ దేశమంతా పండుగ జరుపుకుంటోంది. 500 ఏళ్ల హిందువుల కళ సాకారమై భవ్య రామ మందిరంలో రామయ్య కొలువు తీరుతున్న అద్భుత ఘట్టాన్ని వీక్షించే భాగ్యం ఈతరానికి కలిగింది. అయోధ్య రామయ్య ప్రతిష్టాపన వేళ అన్ని ఆలయాల్లో ఉత్సవాలు జరిపించాలన్న పిలుపుమేరకు కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో సోమవారం పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామదుగు శ్రీనివాస శర్మ తెలిపారు. ఈపర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం 8 గంటలకు ఆలయంలో శ్రీరామ రక్ష మహా యజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సీతారాములకు ప్రత్యేక అభిషేక పూజలు జరిపించి అయోధ్య ప్రతిష్టాపన ముహూర్తం అనంతరం గ్రామంలో సీతారాముల శోభాయాత్రను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అయోధ్య రాముని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

కట్టంగూర్,జనవరి 21,(ప్రభాతవార్త



కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన నల్ల జయలక్ష్మీ, గుడిపాటి ధనలక్ష్మిలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, ఆయా కుటుంబాల సభ్యులు నల్ల జనార్ధన్, అరుణమేడమ్, గుడిపాటి రామలింగయ్య,జగదీశ్వర్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరినీ ఓటరు జాబితాలో నమోదు చేయాలి

**- ఎలక్ట్రోరోల్ పరిశీలకురాలు శ్రీ దేవసేనా**

**- సిరిసిల్లలో 112,113 పోలింగ్ బూత్‌లను తనిఖీ చేసిన పరిశీలకురాలు**





**సిరిసిల్ల బ్యూరో, జనవరి 21, ప్రభాతవార్త :** ఫోటో ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించడం కోసం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త, పునరీక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని జనవరి 1,2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులను తప్పని సరిగా ఓటరు జాబితాలో చేర్చాలని ఎలక్ట్రోరోల్ పరిశీలకురాలు శ్రీ దేవసేనా ఆదేశించారు. ఫోటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2024లో బాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిరిసిలన పట్టణం గీతనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 112,113 పోలింగ్ బూత్‌లలో బిఎల్‌ఓల ఆద్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సంక్షిప్త, పునరీక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ఆమె జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి తనిఖీ చేశారు. మీ పోలింగ్ బూత్ పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు..? స్పెషల్ క్యాంపెయిన్ డేలో బాగంగా ఎంతమంది నుంచి కొత్త ఓటర్ల నమోదు, సవరణల దరఖాస్తులు స్వీకరించారు, చనిపోయిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారా..? అనే వివరాలను ఆమె సంబందిత బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6,7,8 దరఖాస్తు పారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉన్నాయా అనే వివరాలను ఆమె ఆరా తీశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఓటరు జాబితా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని ఎలాంటి తప్పులు లేకుండ ఓటరు జాబితా తయారు చేసేందుకు క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు కృషి చేయలన్నారు. కొత్తగా ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన యువతీ, యువకులతో ఆమె మాట్లాడారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో విలువైన ఆయుదమని ఓటు విలువను తెలుసుకుని ఎన్నికల్లో తప్పని సరిగా వినియోగంచుకోవాలని సూచించారు. మీ స్నేహితుల్లో ఎవరైనా ఓటరు నమోదకు అర్హులైన వారు ఉంటే వెంటనే వారితో దరఖాస్తు చేయించాలన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త, పునరీక్షణ కార్యక్రమం జిల్లాలోని 547 పోలింగ్ బూత్‌లలో నిర్వహించడం జరుగుతుందని ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరు జాబితాలో నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామని ఎలాంటి తప్పులు లేకుండ ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలకురాలు శ్రీదేవసేనకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ఆర్‌డిఓ ఆనంద్ కుమార్, తహసీల్దార్ షరిప్ మోహినుద్దిన్, ఉప తహసీల్దార్ విజయ్, బాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

**- డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వెంకటేశ్వర రెడ్డి**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** నిర్దేశించిన బొగ్గు, ఓబి ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఆదివారం సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 ప్రాజెక్ట్ పని స్థలాలను వ్యూపాయింట్ ద్వారా పరిశీలించారు. అనంతరం క్వారీ లోపలికి దిగి, ఓసిపి 3లో ఓబి తొలగింపు పనులు నిర్వహిస్తున్న ఆర్‌విఆర్ కంపెనీ పనులను కూడా పరిశీలించారు. వారికి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ఏరియాలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించటం కోసం తీసుకుంటున్న చర్యలను, చేపడుతున్న ప్రణాళికల గురించి వివరించారు. డైరెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించినటువంటి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అలాగే మట్టి వెలికి తీత (ఓబి) ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని, అందుకు కావాల్సిన ప్రణాళికలను రూపొందించుకోవాలని, తగిన చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వారి వెంట ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, సర్వే అధికారి నర్సింగ రావు, అఫీషియేటింగ్ సీనియర్ సెక్యూరిటీ అధికారి వెంకట మోహన్‌తోపాటు తదితరులున్నారు.

# అర్హులైన వారు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చూడాలి

**- రాష్ట్ర ఎన్నికల కలెక్టర్ అబ్జర్వర్ దేవసేన**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని రాష్ట్ర ఎన్నికల రోల్ అబ్జర్వర్ దేవసేన అధికారులకు సూచించారు. ఆదివారం రామడుగు మండలం వెదిరా గ్రామంలో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రంను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులైన వారు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా బూత్ లెవెల్ అధికారులు చూడాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫామ్ 6 ద్వారా వారి దరఖాస్తును బిఎల్‌ఓలకు అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్, తహసిల్దార్ భాస్కర్, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.



# క్యాంప్‌లను సందర్శించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పాలకుర్తి మండలంలోని లక్ష్మీపూర్, కుక్కలగుడూర్‌తోపాటు అంతర్గాం మండలంలోని ముర్మూర్, పెద్దంపేట గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపులను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని, బిఎల్‌ఓల పని తీరుపున పలు సూచనలు చేశారు.



# రాజన్న సన్నిధిలో రాములోరి విజయ యాత్ర

**వేములవాడ, ప్రభాతవార్త:** అఖండ భారతావని ఎదురు చూస్తున్న అద్భుత ఘట్టం 500 ఏళ్ల నాటి నిరీక్షణకు జరపడుతున్న అయోధ్య శ్రీ రామ జన్మ భూమి శ్రీ బాలరాముని విగ్రహా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో శ్రీ రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వేములవాడ, హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో అంగరంగ వైభవంగా శ్రీరాముని విజయ శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య వక్త ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రచారక్ సందీప్ మాట్లాడుతూ రాముడి జీవితాన్ని ప్రతీ ఒక్కరూ దర్శంగాతీసుకొని ముందుకెళ్లాలని, 500 ఏండ్ల నిరీక్షణకు తెర పడుతున్న నేపథ్యంలో నేడు సోమవారం రోజున ప్రతీ ఒక్క హిందువు తన ఇంట్లో రామ జ్యోతి వెలిగించి, ఆ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని, అలాగే ఎందరో ఆత్మ బలిదానాలను గావించి తెచ్చుకున్న ఈ విజయంలో వారిని కూడా స్మరిస్తూ రేపటి కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని కోరారు. అలాగే మొదటి, రెండవ సారి కరసేవకులుగా వెళ్లిన ఘర్షకుర్తి వెంకన్నను, కొండంపుల్లా రెడ్డిని సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి రాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, పలువురు వార్డు కౌన్సెలర్లు, ప్రజాప్రతినిధులు, శ్రీరామ జన్మభూమి తీర్థ యాత్ర ట్రస్ట్ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు.






వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్: 8008003364